# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 87 | హైదరాబాద్ | గురువారం 18-09-2025 | పేజీలు : 12




11లో

ట్రంప్ కు మరో షాక్..
భారత్‌కు రానున్న యూకే ప్రధాని స్టార్మర్



ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి

## నోటిఫికేషన్

11లో

### నిజాం పాలనలో

## అనేక దారుణాలు జరిగాయి

హైదరాబాద్ విమోచనంపై నరేంద్ర మోదీ వ్యాఖ్యలు

- సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పం వల్లే హైదరాబాద్ విలీనం సాధ్యమైందని వెల్లడి
- గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని దశాబ్దాలుగా విస్మరించాయని విమర్శ
- తమ ప్రభుత్వం వచ్చాకే ఈ వేడుకను చిరస్మరణీయం చేసిందని వ్యాఖ్య


11లో

## నేటి భారతం

- ప్రశ్న ఏదైనా కావచ్చు మీరు ప్రేమతో బదులిస్తే, మనం గడిపే ప్రతిరోజూ అందంగా ఉంటుంది. బదులిచ్చే విధానంతో సగం ప్రపంచాన్ని ఈజీగా గెలవవచ్చు..
- అలాగే అందరం అదృష్టం అంటుంటాం కానీ చాలామంది అదృష్టమంటే ధనం, ఆస్తులుండటం అనుకుంటారు.. ఇది చాలా పొరబాటు.. మీ చేతి నిండా పని, కడుపునిండా తిండి, కంటి నిండా నిద్ర.. అలాగే కష్టసుఖాలను పంచుకునే స్నేహితులు, సన్నిహితులు ఉండటమే అదృష్టమంటే..
- నీ జీవితం నీ ఇష్టానుసారంగా సాగుతుంది.. ఆ ప్రయాణంలో అది నీకు ఎన్నెన్నో పాఠాలను నేర్పిస్తుంది..
- మంచిని తీసుకుని, చెడును వదిలేయడం నీ నేర్పరితనం.. అలాగే ఓడిపోతామేమో అన్న భయాన్ని ఈ క్షణమే వదిలెయ్యండి..
- నువ్వు ఒప్పోకోనంతవరకు నువ్వు ఎప్పుడూ ఓడిపోవు..
- ఎక్కువగా ఆందోళన చెందవద్దు.. చేదు ఆలోచనలు చేయవద్దు.. ఎందుకంటే మన జీవితకాలం చాలా చిన్నది.. సమయం చాలా వేగంగా గడిచిపోతుంది. గడిచిపోయిన క్షణాలు ఎప్పటికీ తిరిగి రావు..
- సో మిత్రమా నీకు అందిన ప్రతి క్షణాన్ని నీకు అనువుగా మార్చుకో.. అదే నీకు విక్టరీని అందిస్తుంది.. అల్ ది బెస్ట్..


– బోయినపల్లి రమణా రావు
సీనియర్ జర్నలిస్ట్..





తెలంగాణ సాయుధ

## పోరాటం చాలా గొప్పది


ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

11లో

### తూనికలు, కొలతలు శాఖలో

## పెరిగిన అవినీతి బరువు..




12లో

- ప్రయివేట్ సిబ్బందితో కలిసి ప్రజలను లూటీ చేస్తున్న అధికారులు
- కరెన్సీలో మోసాలు.. ప్రమాణాలకు విరుద్ధంగా తూకాన్ని పెంచడం..
- ముడుపులు అందుకుంటున్న అధికారులు పర్యవేక్షించడం లేదన్నది విమర్శ
- అనధికారంగా వినియోగదారులనుంచి వసూళ్లు చేస్తున్న వ్యాపారస్తులు
- సరైన రశీదులు ఇవ్వకుండా ఇష్టానుసారం డబ్బులు తీసుకుంటున్న వైనం
- లీగల్ మెట్రాలజీ నిబంధనలకు యథేచ్ఛగా తూతూ పొడుస్తున్న దుర్మార్గం
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న నియంత్రణలో లోపాలు.. సిబ్బంది కొరత
- పలు సమస్యలతో, పెను అక్రమాలు జరుగుతున్నా చర్యలు శూన్యం
- ప్రభుత్వం దృష్టిపెట్టి పరిష్కార మార్గాలు అన్వేషించాలని డిమాండ్ చేస్తోంది " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "


## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

- విశాఖలో 'స్వస్త్ నారీ' కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం అన్న చంద్రబాబు
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఉద్ఘాటన
- ప్రతీ కుటుంబానికి రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అని ప్రకటన



అమరావతి, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

తరువాయి 11లో



11లో

### ప్రధాని మోదీ

## బర్త్‌డే స్పెషల్..

ప్రపంచ రికార్డు దిశగా భారీ రక్తదాన శిబిరంఉండండి

- అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరం
- ప్రారంభించిన గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ
- రక్తదాన అమృత్ మహోత్సవ్ 2.0 పేరిట భారీ ఈవెంట్
- 75 దేశాల్లో 3 లక్షల యూనిట్ల రక్తం సేకరణే లక్ష్యం
- సేవే పరమావధి అనే మోదీ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం

## మాట నిలబెట్టుకోని ప్రభుత్వం..

వుమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ స్కీం పేదల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది.. ఆరోగ్యశ్రీలో ఆరోగ్య మిత్రలుగా పనిచేస్తున్నవారు 2007 నుంచి దాదాపు 18 సంవత్సరాలుగా అత్యంత శ్రమకోర్చి విధులు నిర్వహిస్తున్నారు.. అయితే ఆరోగ్య మిత్రల క్యాటగిరీ మార్పు చేయమని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ పెద్దల చుట్టూ వారు తరుగుతూనే ఉన్నారు.. తమ జీత భత్యాలు పెంపు గురించి ఆలోచించమని వేడుకుంటూ ఉన్నారు.. మంత్రులు హామీలు ఇస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు..


12లో

# సంపాదకీయం

## వలసల ఉద్యమం...

అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వలసలు. ఆయా దేశాల్లో జీవన ప్రమాణాలు అత్యున్నతంగా ఉండటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటంతో ఇతర దేశాల నుంచి వలసలు బాగా పెరిగిపోయాయి. గతంలో వారికి సాదర స్వాగతం లభించేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. చాలా దేశాలలో "స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దక్కాలి" అనే నినాదంతో నిరసనలు, ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి. లండన్ నగర కేంద్రంలో వలసదారుల వ్యతిరేకంగా భారీ ఆందోళన జరిగింది. వేలాది మంది ప్రజలు పాల్గొన్న ఈ నిరసనలో, ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. యూరప్‌లో వలసదారులపై పెరుగుతున్న వ్యతిరేకత మరోసారి స్పష్టమవుతోంది. యూనైటెడ్ కింగ్ డమ్ (బ్రిటన్) రాజధాని లండన్ లో అనూహ్య రీతిలో చోటు చేసుకున్న నిరసన ఇప్పుడు ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. యూకే చరిత్రలోనే అతి పెద్ద నిరసనగా దీన్ని అభివర్ణిస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో లండన్ రోడ్లపైకి 1.10 లక్షల మంది వచ్చి నిరసన తెలిపారు. దీనికి వ్యతిరేకంగా స్టాండ్ అప్ టు రేసిజిమ్ పేరుతో మరో నిరసన జరిగింది. లండన్ లో ఈ నిరసనకు వలసలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న కార్యకర్త టామీ రాబిన్సన్ ఆధ్వర్యంలో యునైట్ ది కింగ్ డమ్ పేరుతో ఈ ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనల్లో అమెరికా.. ఇజ్రాయెల్ జెండాల్ని కొందరు నిరసనకారులు ప్రదర్శించారు. అంతేకాదు.. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ విధానాల్ని తప్పుపడుతూ నినాదాలు చేశారు. వలసల్ని వెంటనే వెనక్కి పంపేయాలంటూ వలసలకు వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న ప్లకార్డుల్ని పెద్ద ఎత్తున ప్రదర్శించారు. ఈ నిరసనల్లో పాల్గొన్న వారిలో కొందరు మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అనే క్యాప్షన్ ఉన్న టోపీల్ని ధరించటం గమనార్హం. ఇటీవల కాలంలో బ్రిటన్ కు అక్రమ వలసలు భారీగా పెరిగాయి. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 28 వేల మందికి పైగా వలసదారులు పడవల ద్వారా బ్రిటన్ కు చేరుకున్నట్లుగా కొన్ని రిపోర్టులు చెబుతున్నాయి. ఇలా వలసలు పెద్ద ఎత్తున చేరుకోవటంపై స్థానిక జనాభా ఆగ్రహంతో ఉన్నారు. అంతేకాదు.. వలసల్ని ప్రభుత్వం హోటళ్లలో ఉంచటాన్ని తప్పు పడుతున్నారు. అక్రమ వలసలు దేశానికి భారంగా మారినట్లుగా యాంటీ ఇమిగ్రేషన్ నిరసనకారులు మండిపడుతున్నారు. ఈ ర్యాలీకి నాయకత్వం వహించిన టామీ రాబిన్ సన్ కు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లాంటి ప్రముఖుల మద్దతు ఉందన్న వార్తలు వస్తున్నాయి. వలసదారులు దేశ వనరుల్ని వాడేస్తున్నారని.. స్థానిక ఉద్యోగాల్ని కొల్లగొడుతున్నట్లుగా నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే బ్రిటన్ ఆర్థికవ్యవస్థ తీవ్రకష్టాల్లో ఉంటే.. అక్రమ వలసదారులు దేశానికి భారంగా మారటమేకాదు.. తమ జాతీయ గుర్తింపు.. సాంస్కృతి విలువలు ప్రమాదంలో పడుతున్నట్లుగా భావిస్తున్నారు. నిరసనకారులకు నాయకత్వం వహిస్తున్న టామీ రాబిన్సన్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న వారికి వ్యతిరేకంగా "స్టాండ్ అప్ టు రేసిజమ్" పేరుతో నిరసన చేపట్టారు. ఇందులో కేవలం 5 వేల మంది మాత్రమే పాల్గొన్నారు. వీరు తమ నిరసనలు తెలిపే వేళలో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. పోలీసుల ముందస్తు జాగ్రత్తల కారణంగా ఈ రెండు వర్గాలు ఒకరి ఎదుట మరొకరు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోటాపోటీగా నిరసనలు నిర్వహించిన నిరసనకారులు ఎదురుపడి ఉంటే పెద్ద సమస్యగా మారటమే కాదు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యేదని చెబుతున్నారు. స్టాండ్ అప్ టు రేసిజమ్ పేరుతో నిరసనలు తెలిపిన ఐదువేల మంది సమూహం పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వారిపై వాటర్ బాటిళ్లు.. ప్లకార్డులతో దాడికి పాల్పడ్డారు. ఈ అల్లర్లతో దాదాపు 26 మంది పోలీసు అధికారులు గాయపడగా.. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతునారు. ఈ అల్లర్లకు కారణమైన వారిలో పాతిక మందిని పోలీసులు అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోనున్నట్లుగా పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. వలసలకు వ్యతిరేకంగా యూకే చరిత్రలో ఇప్పటివరకు ఎప్పుడూ లేని రీతిలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీ రానున్న రోజుల్లో తీవ్రమైన రాజకీయ పరిణామాలకు కారణమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విదేశాల నుంచి వచ్చిన వలసదార్లు, ప్రధానంగా భారతీయులకు వ్యతిరేకంగా ఆదివారం ఆస్ట్రేలియాలోని పలు నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. ఒక ప్రణాళిక ప్రకారం 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' పేరుతో ఈ ప్రదర్శనలను నిర్వహించారు. భారతీయుల వలసలు దేశ సంస్కృతికి ముప్పు కలిగిస్తున్నాయని నిర్వాహకులు ఆరోపించారు. ఇది 'కొత్త సంస్కృతి స్థాపన'కు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. 100 ఏళ్లలో వచ్చిన గ్రీకులు, ఇటాలియన్ల కన్నా అయిదేళ్లలో వచ్చిన భారతీయుల సంఖ్యే అధికంగా ఉందని విమర్శించారు. వలసదార్ల కారణంగా ఇళ్ల కొరత ఏర్పడిందని, ఉద్యోగ భద్రత తగ్గిందని, జీవన ప్రమాణాలు, పర్యావరణం, జాతీయ గుర్తింపునకు ముప్పు ఏర్పడిందన్నారుఐరోపాలో ఈ సెగ మరింత తీవ్రంగా ఉంది. లండన్ వీధుల్లో ఏకంగా లక్షన్నర మంది వలసలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలో పాల్గొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జర్మనీ, డబ్లిన్, వార్సా వంటి నగరాల్లోనూ ఇదే తరహా ఆందోళనలు జరిగాయి. ఈ పరిణామాలన్నీ విదేశాల్లో విద్య, ఉద్యోగాల కోసం వెళ్లే భారతీయులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఆర్థిక భద్రతే కాకుండా, సామాజిక భద్రత కూడా కరవయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వలస వ్యతిరేక నిరసనలు ముదిరితే, భారతీయులే లక్ష్యంగా జాతి విద్వేష దాడులు జరిగే ప్రమాదం లేకపోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం దౌత్యపరంగా గట్టి చర్యలు తీసుకోవడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. కేవలం సూచనలు, సలహాలకే పరిమితం కాకుండా, ఆయా దేశాలతో చర్చించి భారతీయుల భద్రతకు భరోసా కల్పించడంలో విదేశాంగ శాఖ విఫలమైందని వారు అభిప్రాయపడుతున్నారు.

# టీడీపీకి దూరంగా... కూటమికి దగ్గరగా

## కమలంలోకి నేతలు


**విశాఖపట్టణం, సెప్టెంబర్ 17, (భారత శక్తి ప్రతినిధి)** ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు చేసిన వారిని తెలుగుదేశం పార్టీ దగ్గర చేర్చుకోవడం లేదు. కొందరు కీలక నేతలను మాత్రమే పార్టీలోకి తీసుకునేందుకు అనుమతిస్తున్నారు తప్పించి అందరినీ చేర్చుకోవాలన్న ఉద్దేశ్యంలో లేదు. వైసీపీలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీపైన, పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేశ్ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన ఎమ్మెల్సీలకు మాత్రం టీడీపీ నో ఎంట్రీ బోర్డు పెట్టేసింది.



అయితే తిరిగి వారు వైసీపీ గూటికి వెళ్లకుండా టీడీపీ ప్రత్యామ్నాయ మార్గాన్ని వారికి సూచించినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీ చేర్చుకోని ఎమ్మెల్సీలను బీజేపీలో చేరుస్తూ నయా ట్రెండ్ కు తెరలేపినట్లు కనిపిస్తుంది. బీజేపీ కూడా పెద్దగా ఆలోచించకుండానే పార్టీ కండువా కప్పేస్తుంది.. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీలో చేరి తిరిగి పెద్దల సభలో స్థానం పొందడానికి రాజ్యసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే ఎమ్మెల్సీ రాజీనామాలను మాత్రం శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఆమోదించలేదు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కానీ ఇంత వరకూ ఛైర్మన్ మాత్రం వారి రాజీనామాల విషయంలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజీనామాలు ఆమోదించి ఆ స్థానాలకు తిరిగి ఎన్నికలు జరిగితే అవి ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం ఖాతాలో పడతాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే శాసనసభలో వైసీపీ సభ్యుల సంఖ్ పదకొండు మాత్రమే కావడంతో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోకే వెళుతుంది. ఈ సమయంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకియా ఖానమ్ ఎమ్మెల్సీకి, వైసీపీకి రాజీనామా చేశారు. జిల్లాలో అనేక మంది నేతలున్నప్పటికీ నాడు మైనారిటీ వర్గమని భావించి జకియా ఖానమ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా ఆమెకు డిప్యూటీ ఛైర్ పర్సన్ పదవిని కేటాయించారు. 2020లో జకియాఖానమ్ ను ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. వచ్చే ఏడాది ఈ పదవి ఖాళీ కానుంది. అయితే జకియా ఖానమ్ తిరుమల దర్శనాల విషయంలో వివాదంలో చిక్కుకోవడంతో టీడీపీ, జనసేన పార్టీలు దూరం పెట్టాయి. దీంతో జకియా ఖానమ్ కూటమి పార్టీలోని మిత్రపక్షమైన బీజేపీలో చేరారు. ఆమెకు రాష్ట్ర బీజేపీ నేతలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే తాజాగా మరో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత బీజేపీలో చేరారు. జేపీ నడ్డా సమక్షంలో పోతుల దంపతులు బీజేపీలో చేరడం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్యే కోటాలో గెలిచిన పోతుల సునీత రాజీనామా చేసి టీడీపీలో చేరాలని భావించినప్పటికీ ఆమె చేరికకు తెలుగుదేశం పార్టీ నేతలే అడ్డుపడ్డారు. పార్టీ అధినేతపై చేసిన విమర్శలతో ఆమెను పార్టీలో చేర్చుకుంటే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించిన టీడీపీ నాయకత్వం పోతుల సునీత చేరికకు బ్రేక్ వేసింది. దీంతో ఆమె కూటమిలోని బీజే?పీలో చేరారు. 2017లో తొలిసారి టీడీపీ ఎమ్మెల్సీగా గెలిచినా 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలయిన తర్వాత వైసీపీలో చేరారు. ఇప్పుడు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరాలని ప్రయత్నించి విఫలమై బీజేపీలో చేరారు.

# టీటీడీ కేంద్రంగా రాజుకున్న రాజకీయం

**తిరుమల సెప్టెంబర్ 17,, (భారత శక్తి ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానాలను రాజకీయాలు వదిలి పెట్టడం లేదు. తాజాగా మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అలిపిరి వద్ద ఓ విగ్రహం పడి ఉందని .. ఈ విగ్రహం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైందవ ధర్మం పట్ల తీవ్ర నిర్లక్ష్యం జరిగిందన్నారు. తక్షణమే టీటీడీ చైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని, సీఎం, డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ ఆ విగ్రహం ఉంది. టీటీడీ చైర్మన్ ఆరోపణలపై టీటీడీ బోర్డు సభ్యులు



ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధపు, అసత్య ప్రచారాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ...తిరుమల పవిత్రత టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరు కి చెందిన ఓ భక్తుడు శనీశ్వరుడు విగ్రహం ఆర్డర్ ఇచ్చాడని.. శిల్పం తయారీలో లోపం రావడంతో.....ఆ రాతివిగ్రహం అక్కడ పడేశారని.. గత పదేళ్లుగా ఆ విగ్రహం ఆ ప్రాంతంలోనే ఉంది....నేడు కరుణాకర్ రెడ్డి ఆ విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహమని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రక్కా ప్లాన్ ప్రకారం ఆ విగ్రహం చుట్టుప్రక్కల నిన్న రాత్రి మద్యంసీసాలు పడేసి... పనిగట్టుకొని టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో శ్రీవారి ఆలయంలోని రాములవారి ఉత్సవవిగ్రహానికి వేలు విరిగిపోయింది ..మూడున్నర సంవత్సరాలు పట్టించుకున్న పాపానపోలేదు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాములవారి విగ్రహానికి ఆగమశాస్త్రం ప్రకారం మరమ్మత్తు చేశాన్నారు. స్వామివారి పట్ల ఇంత నిర్లక్ష్యం ఉన్న నువ్వా..? హిందుత్వం గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవని మరో బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు హెచ్చరించారు. ఇంట్లో ఆచరించే మత విశ్వాసాలు వేరు...బయట రాజకీయ ఉనికి కోసం, ధనర్జాన కోసం హిందువుడిలా కరుణాకర్ రెడ్డి నటిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ఉనికి కోసం, మీడియాలో కనిపించాలనే ఉద్దేశంతో....భూమన కరుణాకర్ రెడ్డి దిగజారిపోయారని మరో సభ్యుడు దివాకర్ రెడ్డి అన్నారు. టీటీడీ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం చాలా దారుణమనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక...అసత్య ప్రచారాలతో హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే పనిగట్టుకున్నారని.. మహావిష్ణువు విగ్రహానికి.... అసంపూర్ణమైన శనిభగవానుడి విగ్రహానికి తేడా తెలీదని విమర్శించారు. ఇలాగే ఉంటే.... కరుణాకర్ రెడ్డిని ప్రజలు తిరగబడి తరమికొట్టడం ఖాయమని మరో సభ్యురాలు పనబాక లక్ష్మి విమర్శించారు. అలిపిరి సమీపంలో ఉన్న విగ్రహం శనేశ్వరుడిది అని 22 సంవత్సరాల నుండి అక్కడే ఉందని స్థపతి గురుస్వామి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. రాయచెరువు రోడ్డు లో తాము నివాసం ఉండగా విగ్రహం సిద్ధం చేశామని.. ఆ విగ్రహం తయారు చేయమని ఆర్డర్ ఇచ్చిన ఆ దాత మరణించారు. ఆ స్థలం సరిపోకపోవడంతో అక్కడి నుంచి అలిపిరి మార్చామన్నారు. బాంబు దాడి ఘటన అనంతరం అక్కడి నుంచి ఖాళీ చేయించారని.. దీంతో చిన్న విగ్రహాలను తీసుకుని ఆ విగ్రహం అక్కడే వదిలేసి వెళ్లామని తెలిపారు. వైఖానస ఆగమ సత్రం తెలియని వాళ్ళు నాపై అసత్యాలు మాట్లాడుతున్నారని భూమన ఆరోపిచారు. ఆది శనీశ్వర విగ్రహం అని చెప్తున్నారు. శంకు చక్రాలు ధరించిన విగ్రహం ఎలా శనీశ్వర విగ్రహము అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఆది శిల్పి చెక్కి పడేశారు అని నిర్లక్ష్యంగా పడేశారు నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారని మండిపడ్డారు. నాపై తప్పుడు కేసు పెట్టి, జైల్లో వేసినా నేను చెప్తూనే ఉంటానన్నారు. తాము హిందూ ధర్మం పట్ల పూర్తి నమ్మకం ఉన్నవాడిని, నాపై ఎన్ని సార్లు దుష్ప్రచారం చేసిన ఎవ్వరు నమ్మరన్నారు.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు



**విజయవాడ, సెప్టెంబర్ 17, , (భారత శక్తి ప్రతినిధి)** ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని రాజకీయ కారణాలతో బహిష్కరించిన పార్టీగా ప్రజల్లో ఛీత్కారాలను ఎదుర్కొంటున్న వైసీపీ.. తమపై ప్రజాగ్రహం వెల్లువెత్తే అవకాశాలను గుర్తించినట్లుగా కనిపిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజా ప్రతినిధి పని.. అసెంబ్లీకి హాజరై.. చట్టాలు చేయడంలో పాలు పంచుకోవడం.. తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడమే. బయట దందాలు చేసుకుంటామని.. రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్యే పదవి అవసరం లేదు. బాధ్యతలు నిర్వహిస్తేనే పదవి ఉంటుంది. ఇప్పటి వరకూ వైసీపీ ఎమ్మెల్యేల్లా ఎవరూ వ్యవహరించలేదు. ఇది వైపరీత్యం కిందకే వస్తుంది. అందుకే ప్రజలు కూడా వీరి గురించి ఆలోచించాల్సిన పరిస్థితిలో పడ్డారు. జగన్ మోహన్ రెడ్డి తనకు అనుకూల మీడియాతో సమావేశం పెట్టినా.. వారు కూడా అసెంబ్లీకి ఎందుకు వెళ్లరని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ జాతీయ మీడియాకు చెందిన రిపోర్టర్ ఇదే ప్రశ్న అడిగారు. ఇక్కడ ప్రెస్మీట్లు పెట్టి గంటల తరబడి మాట్లాడే బదులు ఆ చెప్పేదేదో అసెంబ్లీకే వెళ్లి చెప్పవచ్చు కదా అని అడిగితే జగన్ సమాధానం చెప్పడానికి ఇబ్బంది పడ్డారు. జాతీయ మీడియాలోనూ ఆయన వ్యవహారశైలి, చేస్తున్న రాజకీయంపై చర్చ జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ఆయన రాజకీయాలపై విమర్శలు వస్తున్నాయిఅసెంబ్లీకి హాజరు కాని వాళ్లకు జీతభత్యాలు ఆపేయడం, అనర్హతా వేటు వేయడంపై సముచితమని.. ముఖ్యంగా.. సరైన కారణం లేకుండా.. చిన్నపిల్లల్లా చట్ట విరుద్ధమైన డిమాండ్లను పెట్టి.. అవి ఇస్తేనే వస్తామని మంకుపట్టు పట్టే రాజకీయ నేతలకు షాక్ ట్రీట్ మెంట్ అవసరమని భావిస్తున్నారు. భవిష్యత్ లో ఇలాంటివి పెరగకుండా ఉండాలంటే.. ఇప్పుడు ఇలాంటి తప్పుడు పనులు చేయుకండా శిక్షించాల్సిందేనన్న భావన ఉంది. అందులో భాగంగానే .. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఈ అంశాన్ని విస్తృతంగా చర్చల్లోకి పెడుతున్నారు. ప్రజల్లో కూడా వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ తీరుపై చర్చ జరుగుతోంది. గతంలో పార్టీల అధినేతలు అసెంబ్లీని బహిష్కరించారు కానీ మొత్తం ఎమ్మెల్యేలు కూడా వెళ్లవద్దని ఎవరూ నిర్ణయం తీసుకోలేదు. ఆ తరహాలోనే జగన్ కూడా.. ఇప్పుడు తన విధానం మార్చుకుని పార్టీ ఎమ్మెల్యేలను పంపించాలని.. తాను మాత్రం దూరంగా ఉండాలని అనుకుంటున్నారు. మాట్లాడే అవకాశం వస్తే తాము అసెంబ్లీకి వస్తామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఇప్పటికే మీడియాకు చెప్పారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాట్లాడే అవకాశం ఇస్తామని అంటున్నారు. వారు అసెంబ్లీకి వెళ్తేనే కదా మాట్లాడే అవకాశం ఇస్తారో లేదో తెలిసేది. అందుకే.. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. కానీ ఆయనకు ఓ ఆత్మన్యూనతాభావం ఉంది. అసెంబ్లీలో ఎవరైనా బాగా మాట్లాడితే.. తనను డామినేట్ చేశారనుకుంటారు. ఆ భావన పెరిగితే.. పంపినా డ్రామాలాడి బయటకు వచ్చేలా చేస్తారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు కు ఆహ్వానం

**అమరావతి సెప్టెంబర్ 17,, (భారత శక్తి ప్రతినిధి)** ఈ నెల 24వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 9 రోజుల పాటు తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆహ్వానించారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు.

==============================

# వెయ్యి కళ్లతో రొయ్య రైతుల ఎదురు చూపు

**ఏలూరు, సెప్టెంబర్ 17, (భారత శక్తి ప్రతినిధి)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై విధించిన టారిఫ్‌లతో అత్యధికంగా నష్టపోతోంది ఆంధ్రప్రదేశ్ అక్వారంగమే. మంచి క్వాలిటీ రొయ్యల ఉత్పత్తిలో పేరుగాంచిన ఏపీ రైతులు.. తమ ఉత్పత్తులను అమెరికాకు ఎక్కువగా ఎగుమతి చేస్తూంటారు. ఇప్పుడు టారిఫ్‌ల కారణంగా ఆర్డర్లన్నీ రద్దు అవుతున్నాయి. దాదాపుగా రూ. 25వేల కోట్ల నష్టం జరుగుతుందని అంచనా. ఈ పరిస్థితిని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. టారిఫ్‌ల వల్ల నష్టపోతున్న పరిశ్రమలను ఆదుకునేందుకు ఓ పథకం తెచ్చే ఆలోచన చేస్తున్నామని కేంద్రం ఇప్పటికే ఓ ప్రకటన చేసింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని రొయ్యల ఎగుమతి పరిశ్రమకు దాదాపుగా రూ. 25,000 కోట్ల నష్టాన్ని కలిగిస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే సగానికిపైగా ఎగుమతి ఆర్డర్లు రద్దయ్యాయి. ఎగుమతి సంక్షోభం వల్ల ఆక్వా రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా టారిఫ్‌లు 59.72 శాతానికి చేరాయి. ఇందులో ముందు ప్రకటించిన 25 శాతం మీద మరో 25 శాతం అదనపు టారిఫ్‌లు, 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ-డంపింగ్ డ్యూటీలు ఉన్నాయి. ఈ టారిఫ్‌ల కారణంగా 200 కంటెయినర్లపై ఏకంగా రూ. 600 కోట్లు అదనపు పన్ను చెల్లించాల్సి వచ్చింది. అందుకే దిగుమతి దారులు ఆర్డర్లు క్యాన్సిల్



చేసుకుంటున్నారు. దేశం నుంచి ఎగుమతి అయ్యే రొయ్యలలో 80 శాతం, మెరైన్ ఎగుమతులలో 34 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వెళు న్నాయి. రాష్ట్రంలో ఆక్వా పరిశ్రమపై ఆధారపడి 30 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. 2024-25లో 7.38 బిలియన్ల విలువైన సీఫుడ్ ఎగుమతులు జరిగాయి, ఇందులో 92 శాతం రొయ్యలు. మొత్తం ఎగుమతుల్లో అమెరికాకు 54 శాతం వెళ్తాయి. అందుకే ప్రభావం ఏపీపై తీవ్రంగా ఉందిటారిఫ్‌ల వల్ల అక్వా రైతులు , వారి కుటుంబాలు కష్టాల్లో పడ్డారని వారిని ఆదుకునేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అక్వా ఫీడ్ ధరను కేజీకి రూ. 9 తగ్గించింది. కొన్ని అంశాల్లో సబ్సిడీలను ప్రకటించింది. ఎగుమతిదారులు, అక్వా కంపెనీలకు బ్యాంకుల మద్దతు అవసరమని, రుణాలు, వడ్డీ రీపేమెంట్లకు 240 రోజుల మారటోరియం, వడ్డీ సబ్సిడీలు, ఫ్రోజన్ రొయ్య పై 5 శాతం జీఎస్టీ తాత్కాలిక మాఫీ వంటి చర్యలు చేపట్టాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు. అలాగే అమెరికాపై మాత్రమే ఆధారపడకుండా ఇతర ఎగుమతి మార్కెట్లను విస్తరించడానికి ఐరోపా యూనియన్, సౌత్ కొరియా, సౌదీ అరేబియా, రష్యాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లు కుదుర్చుకోవాలని చంద్రబాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత సాయం చేసినా కేంద్ర జోక్యంతోనే సమస్య పరిష్కారం అవుతుందని చంద్రబాబు భావిస్తున్నాకు. భారత్ కు పోటీగా ఈక్వెడార్.. సముద్ర ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ఈ దేశంపై ట్రంప్ పదిహేను శాతం పన్ను విధించారు. దాంతో పోలిస్తే భారత్ పై చాలా ఎక్కువ పన్నులు వేసినట్లే. భారత్, అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. అక్వారంగానికి మేలు చేసేలా.. డీల్ కుదిరితే..మంచిదే.. లేకపోతే ఆదుకునేందుకు గట్టి చర్యలు తీసుకోవాల్సిందేనని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.

భారత శక్తి

గురువారం, 18 సెప్టెంబర్ 2025

# హైదరాబాద్ లోనూ బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

హైదరాబాద్, సెప్టెంబర్ 17, , **(భారత శక్తి ప్రతినిధి)**
హైదరాబాద్‌లో రూ.5కే టిఫిన్ అందించేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా ఈ టిఫిన్ అందించనున్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లలో త్వరలో ఈ బ్రేక్ ఫాస్ట్‌ను అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్‌లో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు రూ.5 భోజన కార్యక్రమం 2013లో మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జీహెచ్ఎంసీ పరిధిలోని రూ.5కే భోజనం అందిస్తున్న ఇందిరమ్మ క్యాంటీన్ల స్టాల్స్‌ను అధికారులు కొత్తగా మారుస్తున్నారు. ప్రస్తుతం 139 చోట్ల ఈ స్టాల్స్ ఉండగా.. వీటి సంఖ్యను 150కు పెంచారు. చాలా ఏళ్లుగా ఈ క్యాంటీన్లు ఏర్పాటు చేయడంతో కొన్ని డ్యామేజ్ అయ్యాయి. మరికొన్నిచోట్ల పూర్తిగా పాడై వినియోగించేందుకు వీలులేకుండా పోయాయి. దీంతో వీటి స్థానంలో రూ.11.43 కోట్లతో బల్దియా కొత్త వాటిని ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే 60 చోట్ల స్టాల్స్ ఏర్పాటు చేయగా.. గతంలో ఉన్న సైజుతో పోలిస్తే మూడింతలు ఎక్కువ స్పేస్ తో వీటిని ఏర్పాటు చేస్తున్నారు.హరేరామ హరే కృష్ణ మూవ్‌మెంట్‌తో కలిసి ప్రభుత్వం రూ.5కే నాణ్యమైన, పౌష్టికరమైన భోజనాన్ని అందిస్తుంది. అయితే, జీహెచ్ఎంసీ త్వరలో ఈ ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5కే బ్రేక్ ఫాస్ట్ స్కీం ను అందుబాటులోకి తేనున్నారు. ఒక్క బ్రేక్ ఫాస్ట్ కు రూ. 19 ఖర్చు అవుతుండగా.. ఇందులో రూ.5 ప్రజల నుంచి తీసుకుంటారు. ఇక జీహెచ్ఎంసీ రూ.14 భరించనుంది. ఈ పథకాన్ని ఈ నెలాఖరులోపు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఇందిరమ్మ క్యాంటీన్లలో త్వరలో అందుబాటులోకి బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ రానుంది. ఈ స్కీంలో భాగంగా ఒక్కో రోజు ఒక వెరైటీ టిఫిన్ పెట్టాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. సోమవారం నుంచి శనివారం వరకు ఆరు రోజులకు ఆరు రకాల పౌష్టికమైన టిఫిన్స్ పెట్టేందుకు జీహెచ్ఎంసీ మెనూ సిద్ధం చేసింది. ఇండ్లీ, పొంగల్, పూరి, ఉప్మా వంటి అల్పాహారాలు ఇందులో ఉన్నాయి. ఇప్పటికే ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తుండగా.. రూ.5కే బ్రేక్ ఫాస్ట్ స్కీం అందుబాటులోకి వస్తే బస్తీ వాసులు, రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17,, **(భారత శక్తి ప్రతినిధి)**
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది. బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..
సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.
ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు.
బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.
వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది.




అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.
ఔెఇఖ-2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్-ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్‌మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబడుతుంది.
పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.
అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.
పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు.
పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది.
ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.
గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.
నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.
రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360-డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔెఇఖ-2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష-కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

# భారంగా మారుతున్న వైఎస్ స్కీమ్స్

విజయవాడ, సెప్టెంబర్ 17,, **(భారత శక్తి ప్రతినిధి)**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు భారంగా మారినట్లు కనిపిస్తున్నాయి. అందుకే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పథకాలకు నిధులను కేటాయించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారిగా రైతులకు ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టారు.అలాగే సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశ్రీని తెచ్చారు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని తెచ్చిపెట్టారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించినా ఈ పథకాలను కొనసాగించారు. వీటికి నాటి ప్రభుత్వం నిధులను కేటాయించింది. కానీ ఆ తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయాయి. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు ఉచిత విద్యుత్తు మాత్రం కొనసాగిస్తూనే నేటి వరకూ కొనసాగిస్తున్నాయి. కానీ ఆరోగ్య శ్రీ పథకంతో పాటు ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాల విషయంలో మాత్రం 2014 నుంచి వచ్చిన ప్రభుత్వాలు వాటికి నిధులను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నాయి. అది ఏపీలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కావచ్చు. తెలంగాణలో నాటి బీఆర్ఎస్ కావచ్చు..
నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు.. నిధులను విడుదల చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయి. పథకాల అమలులో లోపాలు ఉండవచ్చు. అవినీతి ఉండవచ్చు. కానీ ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులను విడుదల చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ లో అయితే తాజాగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రభుత్వం ఎత్తివేసింది. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా కింద కొత్త పథకాన్ని తెచ్చింది. ఇది ప్రభుత్వంపై భారం పడకుండా కేవలం బీమా సంస్థలు చెల్లించేలా కొత్త పథకాన్ని ప్రారంభించారు. అయితే ఆరోగ్యశ్రీ బకాయిలను తమకు రెండు వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, బీమా మొత్తం ఆ కంపెనీలకు ఎలా చెల్లిస్తారని ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. తమకు చెల్లించలేని స్థితిలో ఉన్న ప్రభుత్వం బీమా సంస్థలకు ఎలా ప్రీమియం చెల్లిస్తుందని నిలదీస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిచిపోయాయి.
నిన్నటి నుంచి ఓపీ సేవలను ప్రయివేటు ఆసుపత్రులు బంద్ చేశాయి. వారంలోగా సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశాయి. తెలంగాణలో ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించింది. ఇప్పటికే తమకు బకాయిలున్న పథ్నాలుగు వందల కోట్ల రూపాయలను వెటనే చెల్లించాలని ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యం కోరుతుంది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆరోగ్య శ్రీ సేవలను నేటి నుంచి బంద్ చేయాలని నిర్ణయించాయి. చర్చలు విఫలం కావడంతో... ప్రయివేటు ఆసుపత్రుల యాజామాన్యం ఆరోగ్య శ్రీ బకాయిలపై గత ఇరవై రోజులుగా చర్చలు జరుపుతుంది.
అయితే చర్చలు కొలిక్కి రాలేదు. దీంతో ఈరోజు అర్ధరాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని ప్రయివేటు యాజమాన్యం నిర్ణయించింది. తెలంగాణలో మొత్తం 33 ఆసుపత్రులకు ఏడాదిగా బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అసోసియేషన్ చెబుతుంది.
ఫీజు రీఎంబర్స్ మెంట్ విషయంలోనూ రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. ఈ రెండు పథకాల్లో పెద్దయెత్తున అవినీతి జరుగుతుందని ప్రస్తుత ప్రభుత్వాలు భావిస్తున్నాయి. అవినీతి జరగకుండా, కరప్షన్ కు పాల్పడకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ, నిధులు ఆపేస్తే సేవలు నిలిచిపోతే ఇబ్బంది పడేది ప్రజలు కదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. లోపాలను సరిదిద్దలేని ప్రభుత్వం కొత్త పాలసీలను తీసుకు రావడం సరికాదంటున్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఫీజు రీఎంబర్స్ మెంట్ విషయంలో కొత్త నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇకపై ఈ నిధులను నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అంతవరకూ ఓకే గాని.. పూర్తిగా పథకాలను నిలిపేస్తే ఇబ్బందులు పడేది ప్రజలు అన్నది గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఆ యా పార్టీల అధినేతలు ఇచ్చిన హామీలను అమలుచేయడానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వాలు విద్య, వైద్యం కోసం ఉపయోగపడే పథకాలను మాత్రం నీరుగార్చేలా చర్యలు తీసుకుంటున్నాయి.

# బొడ్డెమ్మ అయింది..ఇక బతుకమ్మ

హైదరాబాద్, సెప్టెంబర్ 17, **(భారత శక్తి ప్రతినిధి)**
తెలంగాణలో సంస్కృతి, సంప్రదాయాలు ప్రకృతితో ముడిపడి ఉంటాయి. తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకొనే బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలు విశిష్టమైనవి. బాలికలు, మహిళలకు ఎంతో ఉత్సాహాన్ని, ఆప్యాయత, అనురాగాలకు ఈ రెండు పండుగలు ప్రత్యేకం. ఇవి మట్టి, పూలతో సంబంధం ఉన్న ప్రకృతి పండుగలు. సెప్టెంబర్ 12న బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి.భాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమిని బొడ్డెమ్మల పున్నమి అంటారు. ఈ నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే పంచమి నుంచి చతుర్దశి వరకు బొడ్డెమ్మ పండుగ జరుపుకొంటారు. ఈ మట్టి పూల పండుగ ముఖ్యంగా బాలికలకు సంబంధించినది. తొమ్మిది రోజులు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 నుండి 8 గంటల వరకు యువతుల జీవన విధానం, ప్రకృతి, గౌరీదేవిని కలగల్పుకొని ఆటపాటలతో తొమ్మిది రోజులు ఆడుకుంటారు. తొమ్మిదవ రోజు రాత్రి బొడ్డెమ్మను స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తారు.యువతులు, మహిళలు అందరూ బొడ్డెమ్మ వద్ద అడుకున్నా. బొడ్డెమ్మ ను కాలనీ లో లేదా గల్లి లో ఆనవాయితీ ప్రకారం మాత్రమే బొడ్డెమ్మను (వేస్తారు) రూపొందిస్తారు. చుట్టుపక్కల బాలికలంతా బొడ్డెమ్మ ఆటపాటల్లో పాల్గొంటారు. ఆచారం ఉన్న కుటుంబాల్లో బాలికలతో దీన్నొక నోముగా పట్టిస్తారు. బాలికకు మూడు లేదా ఐదేండ్లప్పుడు ఈ నోమును పట్టించి యుక్తవయసు వచ్చేవరకు కొనసాగిస్తారు. అమ్మాయికి పెళ్లి కావాలని, వైవాహిక జీవితం బాగుండాలని గౌరీదేవిని అర్చించే నోము ఇది. బొట్టె, బొడ్డె అంటే చిన్న అని. బొడ్డెమ్మ అంటే చిన్న పిల్ల అనే అర్థంతో ఈ పండుగ జరుపుకొంటారు.బొడ్డెమ్మను వేసేవారు చెరువు దగ్గరకు వెళ్ళి పుట్టమన్ను తెచ్చి నీటితో తడిపి ఒక చెక్క పీటపై నాలుగు మూలలతో ఐదు అంతస్తులుగా పేరుస్తారు. ఆపైన ఒక చెంబు, ఆ పైన జాకెట్ ముక్క పెట్టి బియ్యం పోస్తారు. ప్రతి రోజు అనగా తొమ్మిది రోజులు సాయంత్రం ఎర్రమట్టి అలికి బియ్యం పిండి, కుంకుమ, పసుపుతో పాటు సహజ సిద్ధంగా దొరికే పూలతో అందంగా అలంకరిస్తారు. ఇలా తొమ్మిది రోజులు అమ్మాయిలు, మహిళలు చప్పట్లు, కోలాటాలతో పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతారు. సంధ్యా సమయంలో దేవతలు ఇంటిలోకి ప్రవేశిస్తారనే విశ్వాసంతో ఈ ఆట



ఆడతారు. పూజలో రోజుకొక రకం ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. బొడ్డెమ్మ బొడ్డెమ్మా కోల్... బిడ్డాలెందారే కోల్... నా బిడ్డలేడుగురు కోల్... నీళ్ళల్లో పడ్డారూ కోల్... అంటూ పాడుకుంటారు. చిన్న చిన్న గుళ్ళు చిత్తారి గుళ్ళు... చూస్తూ చూస్తూ మా తాత సున్నమేయించాడు. నవ్వుతూ మా నాన్న నంది తెప్పించాడు అని ఇలా రకరకాల పాటలు పాడుతూ బొడ్డెమ్మను కొలుస్తారు.ఆట ముగిశాక అందరూ చుట్టూ కూర్చొని నిద్రపో బొడ్డెమ్మ... నిద్రపోమ్మా. నిద్రాకు నూరేండ్లు నీకు వెయ్యేండ్లు. నిన్ను గన్నతల్లికి నిండునూరేండ్లు. అంటూ అన్ని రకాల పూల పేర్లు వచ్చే పాటలు పాడుతారు.పీట బొడ్డెమ్మ, గుంట బొడ్డెమ్మ, పందిరి బొడ్డెమ్మ, బాయి బొడ్డెమ్మ, అంతరాల బొడ్డెమ్మ అనే పేర్లతో బొడ్డెమ్మను తయారుచేస్తారు. బొడ్డెమ్మను పీట పై రూపొందించిన కొందరు పందిరి వేయడం, కేవలం పీఠం పై రూపొందించిన ఇలా కొలిచిన భావం ఒక్కటే. తొమ్మిది రోజుల ఉత్సవంలో చివరిరోజు ఉదయం గుంటల్లో పోసిన బియ్యంతో తొమ్మిది కుడుములు చేసి గౌరీదేవికి నైవేద్యం పెడతారు. అనంతరం అమ్మాయిలకు తినిపిస్తారు. చివరి ఆ రోజు గౌరమ్మను చేసి పసుపు కుంకుమలు, అక్షింతలు, పూలతో పూజించి, ఆడుకున్న తరువాత చెరువులో పోయిరా బొడ్డెమ్మ... పోయిరావమ్మా అంటూ పాడుతూ నిమజ్జనం చేయడంతో బొడ్డెమ్మ వేడుకలు పూర్తవుతాయి.బొడ్డెమ్మ వేడుకలు పూర్తయిన మరుసటి రోజు అనగా మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. ఇలా తెలంగాణలో సుమారు 25 రోజులు ఆడపడుచుల బొడ్డెమ్మ, బతుకమ్మ వేడుకల తో పాటు దసరా వేడుకలతో కోలాహలం, సందడి నెలకొంటుంది.

# మెడికల్ కాలేజీపై పొలిటికల్ వార్

నెల్లూరు సెప్టెంబర్ 17, **(భారత శక్తి ప్రతినిధి)**
ఏపీలో ప్రస్తుతం మెడికల్ కాలేజీల వ్యవహారంపై పొలిటికల్ వార్ జరుగుతోంది. అత్యధిక మెడికల్ కాలేజీలు మా హయాంలో వచ్చాయంటే, లేదు మా హయాంలోనే వచ్చాయంటూ టీడీపీ, వైసీపీ పోటా పోటీగా చెప్పుకుంటున్నాయి. జిల్లాకో మెడికల్ కాలేజీ తెచ్చిన ఘనత మాదేనంటూ జగన్ చెబుతున్నారు, వైసీపీ హయాంలో కట్టింది కేవలం మొండిగోడలేనంటూ టీడీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా టీడీపీ సోషల్ మీడియా కౌంటర్ అటాక్ మొదలు పెట్టింది. ఈ అటాక్ తో వైసీపీ సైలెంట్ అవుతుందని అంటోంది. ఆ రెండిటి మధ్య పోలిక.. విజయనగరం జిల్లాలో మెడికల్ కాలేజ్ పరిస్థితి ఇది,



అదే విజయనగరంలో వైసీపీ ఆఫీస్ ఇలా తళతళలాడిపోతోంది. అంటూ రెండు భవనాల ఫొటోలను పక్క పక్కన పెట్టి టీడీపీ ఓ టెంప్లేట్ చేసింది. ఏలూరు, రాజమండ్రి, పిడుగురాళ్ల మెడికల్ కాలేజీల ఫొటోలు ఓవైపు, మరోవైపు అదే ప్రాంతంలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయాల ఫొటోలు జోడించింది. ఈ ఫొటోలు చూస్తే జగన్ ఏచేశారనేది ప్రజలకు క్లియర్ కట్ గా అర్థమవుతుందని అంటున్నారు టీడీపీ నేతలు. టీడీపీ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసిన ఈ ఫొటోలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. మెడికల్ కాలేజీల పేరుతో 4,500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన జగన్? ఆ నిధులతో 26 జిల్లాల్లో వైసీపీ పార్టీ ఆఫీసులు కట్టుకున్నాడు. 17 మెడికల్ కాలేజీలు కట్టేశా అంటున్న జగన్ కట్టిన మెడికల్ కాలేజీల పరిస్థితి చూడండి. అదే జిల్లాలో జగన్ కట్టించిన వైసీపీ పార్టీ ఆఫీసుల హంగులు చూడండి మెడికల్ కాలేజీల పేరుతో 4,500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన జగన్, ఆ నిధుల్ని పక్కదారి పట్టించారని, 26 జిల్లాల్లో వైసీపీ పార్టీ ఆఫీసులను అందంగా కట్టుకున్నారని టీడీపీ అంటోంది. 17 మెడికల్ కాలేజీలు కట్టేశానంటున్న జగన్, వాటి పరిస్థితి ఒక్కసారి చూడాలని చెప్పింది. మెడికల్ కాలేజీల పరిస్థితి చూడండి ? అదే జిల్లాలో జగన్ కట్టించిన వైసీపీ పార్టీ ఆఫీసుల హంగులు చూడండి. అంటూ ఫొటోలు విడుదల చేసింది. పార్టీ ఆఫీస్ ల కోసం రూ.500 కోట్ల ప్రజాధనాన్ని, రూ.688 కోట్ల ప్రభుత్వ భూములని జగన్ మింగేశారని ఆరోపించింది టీడీపీ. మెడికల్ కాలేజీలు కట్టామని చెబుతున్న జగన్, ఒక్కచోట అయినా పూర్తయిన భవనాన్ని చూపించాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు కేవలం తమ పార్టీ ఆఫీస్ ల నిర్మాణంపై జగన్ శ్రద్ధ పెట్టారని, అదే శ్రద్ధ మెడికల్ కాలేజీల నిర్మాణంపై పెట్టి ఉంటే ఫలితం ఉండేదని టీడీపీ ఎద్దేవా చేస్తోంది. నిర్ణయం ప్రజలదే.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకో పార్టీ ఆఫీస్ ని ఘనంగా ప్రారంభించుకున్నారు. అప్పట్లోనే టీడీపీ ఈ భవనాలపై ఆరోపణలు చేసింది.

# మోడీకి ట్రంప్ కాల్...
## బర్త్ డే విషెస్ చెప్పిన అమెరికా ప్రెసిడెంట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17, **(భారత శక్తి ప్రతినిధి)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ప్రధాని మోదీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ట్రంప్ సుంకాల తర్వాత, భారత్-అమెరికా మధ్య సంబంధాలలో కొంత ఉద్రిక్తత నెలకొంది. కానీ ఇప్పుడు ఈ ఉద్రిక్తత నెమ్మదిగా తొలగిపోతోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడిప్పుడే తిరిగి గాడిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఫోన్ కాల్ ప్రాధాన్యత సంతరించుకుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ప్రధాని మోదీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "ధన్యవాదాలు నా మిత్రమా, నా 75వ పుట్టినరోజు సందర్భంగా మీ ఫోన్ కాల్, శుభాకాంక్షలకు ధన్యవాదాలు. మీలాగే, నేను కూడా భారతదేశం-అమెరికా ప్రపంచ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం మీరు చేస్తున్న చొరవకు మేము మద్దతు ఇస్తున్నాము." అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు.ట్రంప్ సుంకాల తర్వాత, భారత్-అమెరికా మధ్య సంబంధాలలో కొంత ఉద్రిక్తత నెలకొంది. కానీ ఇప్పుడు ఈ ఉద్రిక్తత నెమ్మదిగా తొలగిపోతోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడిప్పుడే తిరిగి గాడిన పడుతున్నాయి. మంగళవారం (సెప్టెంబర్ 16) భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చించారు. చర్చల తర్వాత, దీనిపై భారతదేశ ప్రకటన కూడా వచ్చింది. ప్రతిదీ సానుకూలంగా ఉందని భారత్ సర్కార్ తెలిపింది. భారతదేశంతో ఒప్పందంలో ఎటువంటి అడ్డంకులు ఉండవని అటు అమెరికన్ చీఫ్ నెగోషియేటర్ బ్రెండన్ లించ్ హామీ ఇచ్చారు

# గులాబీని బీట్ చేసేలా ప్రోగ్రామ్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 17, **(భారత శక్తి ప్రతినిధి)**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత కార్యక్రమాలతో పార్టీ కంటే ముందుండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువగా తన సోదరుడు కేటీఆర్ ను కార్యక్రమాల్లో బీట్ చేయడానికి నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అందుకే కవిత నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీని కొంత ఇరుకునపడేస్తున్నాయి. అయితే కల్వకుంట్ల కవిత మాత్రం ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలిపెట్టడం లేదు. కారు పార్టీ కన్నా జాగృతిని ముందుంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కవిత వెనక కొందరు కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఆమెకు సపోర్టుగా కుటుంబ సభ్యులు కానీ, పార్టీ సభ్యులు కానీ లేరు. తాను ఒంటరిగానే కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతుండటంపై ఇప్పుడు చర్చ జరుగుతుంది. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయాలని కవిత భావిస్తుంది. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి కవితను కలవడంతో ఇప్పుడు చర్చనీయాంశమైంది.కవిత తాను బీఆర్ఎస్ లీడర్ నే అని చెప్పుకుంటున్నారు. తమ నేత కేసీఆర్ అంటున్నారు. కానీ కార్యక్రమాలు మాత్రం జాగృతి పేరుతో చేస్తున్నారు. కవిత ఈ సొంత రాజకీయం చేయడం పార్టీకి నష్టమా? లాభమా? అన్న చర్చ గులాబీ పార్టీ నేతల్లోనే వినిపిస్తుంది. రేపు భవిష్యత్ లో తెలంగాణ జాగృతి నేతలకు టిక్కెట్లు కావాలన్న డిమాండ్ కూడా కల్వకుంట్ల కవిత ఉంచబోతున్నట్లు సమాచారం. తన అనుచరులకు ఇన్ని సీట్లు ఇస్తేనే తాను పార్టీకి మద్దతుగా ఉంటానని, లేకపోతే వేరే కుంపటిపెట్టుకుంటానన్నహెచ్చరికలు కూడా చేసేఅవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే కల్వకుంట్ల కవిత సొంతంగా ప్రజా ఉద్యమాలు చేపడుతున్నారన్న అనుమానం పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్ల కోసం ఆ మధ్య రైల్ రోకుకు పిలుపునిచ్చారు.అయితే ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేయడంతో ఆ కార్యక్రమాన్నివాయిదా వేసుకన్నారు. కానీ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి సంబరాలు చేసి వాయిదా వేసుకున్నారు. భద్రాచలం రామాలయ భూముల గురించి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. మహిళలకు డబ్బులు ఇస్తామన్న కాంగ్రెస్ హామీపై పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. అందులో స్వయంగా పాల్గొన్నారు కూడా. ధర్నా చౌక్ దగ్గర ఎవరైనా ధర్నాలు చేస్తుంటే వెళ్లి మద్దతు పలుకుతున్నారు. కవితతో పోటీగా రాజకీయాలు చేయడంలో బీఆర్ఎస్ విఫలవుతోందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. కవిత రాజకీయాలను ఎలా ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలు మాత్రం లేవనే చెప్పాలి. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడినట్లుంటుందన్న పరిస్థితిలో కారు పార్టీ ఉంది. కవితను సస్పెండ్ చేయడంతో ఆమె మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశాలున్నాయి. కేసీఆర్ నుంచి సరైన నిర్ణయం కూడా లేకపోవడంతో ఎవరూ కిమ్మనడం లేదు. బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలని ఈ దీక్షను సొంతంగానే చేపట్టారు.

# తాండూర్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



తాండూర్; సెప్టెంబర్ 17 **(భారత శక్తి ప్రతినిధి)**
తాండూర్ మండలంలో బుధవారం ఘనంగా ప్రజాపాలన దినోత్సవ సంబరాలు జరిగాయి. అదేవిధంగా పలు కార్యాలయాల్లో సైతం జెండాలు ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడిఓ శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేయగా తాండూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో సీఐ దేవయ్య,తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కిరణ్ కుమార్,మాదారం పోలీస్ స్టేషన్లో ఎస్సై సౌజన్య, తహసిల్దార్ కార్యాలయంలో డీటీ కల్పన ,మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారి సుష్మ,ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి మల్లేశం, ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రంలో మండల వైద్యధికారి జాన్సీ రాణి, లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణ లో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎందరో మహనీయుల ఫలితమే రాష్ట్రానికి స్వేచ్ఛ వచ్చిందన్నారు. రాష్ట్రం కోసం పోరాటం చేసిన మహనీయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పద్మజా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా,సిరంగి శంకర్,సూరం రవీందర్ రెడ్డి,సాలిగామ బాణయ్య, రత్నాకర్ రావు,ఎల్కా రాంచందర్,దాత్తత్రేయ రావు,అబ్బుసాద్,రవి,ఎగిడి సంతోష్,ఏమార్వో కార్యాలయం సిబ్బంది పద్మా,రాజేశ్వరి,రాజలక్ష్మి,రాణి,స్వామి,అలీ విశ్వనాథ్,లు తదితరులు పాల్గొన్నారు.
=============================

# సాయుధ అమరుల త్యాగం.. తెలంగాణ విమోచనం


## కార్యకర్త న్యాయవాది కర్నె రవి



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 17, **(భారత శక్తి ప్రతినిధి)**
ఎందరో తెలంగాణ సాయుధ పోరాట వీరుల కృషి ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి అన్నారు. బుధవారం కరకగూడెం మండలం కన్నాయిగూడెం పంచాయతీలోని ఆదివాసీ గ్రామం అంగూరి గూడెం గ్రామంలో కర్నే రవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు మహానుభావులు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి తమ ప్రాణ త్యాగం చేసి, రాష్ట్రాన్ని సాధించి పెట్టారని అన్నారు. గ్రామంలోని ఆదివాసీల సమస్యలు నేటికీ పరిష్కారం కాకుండా అలాగే ఉన్నాయని అన్నారు. గ్యాస్ సౌకర్యం, కరెంటు సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేకుండా ఆదివాసులు ఇబ్బంది పడుతున్న ఎమ్మెల్యేలు ఎంపీలు ఏమి పట్టించుకోకుండా పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. అంగూరి గూడెం గ్రామానికి రోడ్డు సౌకర్యం, కరెంటు వచ్చినప్పటికీ, స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు నిర్లక్ష్యం అధికారులు అశ్రద్ధా చేస్తున్నారు అన్నారు. అతి త్వరలోనే గ్రామానికి రోడ్డు కరెంటు నీళ్ల సౌకర్యం కల్పిస్తానని కర్నె రవి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.
==================================

# కులవృత్తి గొప్పతనాన్ని, వైభవాన్ని పెంపొందించడమే విశ్వకర్మ జయంతి ఉద్దేశ్యం: జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు

కడప, సెప్టెంబర్ 17(భారత శక్తి ప్రతినిధి) : కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతకు మూలపురుషుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.



బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు తోపాటు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా. శ్రీనివాసా చారి, ఎస్డీసి వెంకటపతి, ఎస్సి కార్పోరేషన్ ఈడీ, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి అంజల పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం సమంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ.. స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి" గా జరుపుకోవడం జరుగుతోందన్నారు.
విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా.. అందులో ఉప సమూహాలైన – కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందనినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా శ్రీ విరాట్ విశ్వకర్మ, గాయత్రి దేవి చిత్రపటానికి ముఖ్య అతిధులు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖఅధికారులు, పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాక రేపుతున్న కోవర్టు రాజకీయాలు

కాకినాడ, సెప్టెంబర్ 17 **(భారత శక్తి ప్రతినిధి)**
శెట్టిబలిజ సమాజిక వర్గానికి జారీ చేసే కుల ధృవీకరణ పత్రాల్లో గౌడ్ శెట్టిబలిజ పేరున పత్రాలు జారీ అవుతుండడంపై వైసీపీకి చెందిన శెట్టిబలిజ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని ప్రచారం జరుగుతున్న నాటి నుంచి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజుకున్న రగడ నానాటికీ ముదురుతోంది. ఇది టీడీపీ, వైసీపీ శెట్టి బలిజ నాయకుల్లో మరింత మాటల యుద్ధం కొనసాగుతోంది. చినికి చినికి గాలివానలా మారి ఇప్పుడు టీడీపీలోనే నిప్పును రాజేసింది. అది ఎంతలా అంటే ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ కోవర్టుగా మారి సొంత పార్టీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై విజిలెన్స్ కమిటీకు ఫిర్యాదు చేశారని, వైసీపీ నేత ఆరోపణలు చేయడం మరింత అగ్గి రాజేసింది. ఇటీవల శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు కుల ధృవీకరణ పత్రాల్లో శెట్టిబలిజ అని కాకుండా గౌడ్ శెట్టిబలిజ అని రావడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన అమలాపురానికి చెందిన వైసీపీ నేతలు కోనసీమ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో అక్కడున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కూడా దీనిపై స్పందించి ఇది ముమ్మాటికీ శెట్టిబలిజలను ఓసీలోకి మార్చే కుట్ర అని విమర్శించారు. అధికార పార్టీలో ఉన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ శెట్టిబలిజ అయి ఉండి అవగాహన లేకుండా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. దీనికి కౌంటర్‌గా మాట్లాడిన మంత్రి సుభాష్ మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. నువ్వు ఒక జోకర్‌లా మాట్లాడుతున్నావని, చిర్ల జగ్గిరెడ్డివి కాదు నువ్వు చీరల జగ్గిరెడ్డి అంటూ వ్యాఖ్యలు చేయడంతో వివాదం



మరింత ముదిరింది. దీనికి కౌంటర్‌గా అమలాపురం చిర్ల జగ్గిరెడ్డితోపాటు పట్టణ వైసీపీ శెట్టిబలిజ నాయకులు వేర్వేరుగా ప్రెస్‌మీట్లు పెట్టి మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసీపీ నేత, మంత్రి సామాజిక వర్గానికి చెందిన సంసాని నాని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. టీడీపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అమలాపురం పట్టణ వైసీపీ నేత సంసాని బులినాని చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. మంత్రిగా ఉన్న టీడీపీ నేత వాసంశెట్టి సుభాష్ వైసీపీ కోవర్టు అని, నీ పార్టీకి చెందిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తులు ఆనందరావుపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించావని ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే పైనే మంత్రి సుభాష్ విజిలెన్స్ కంప్లైంట్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. మంత్రి సుభాష్ వ్యవహార శైలి వల్ల బీసీ సామాజిక వర్గం ఇతర సామాజిక వర్గాలతో సంబంధాలు దెబ్బతింటున్నాయని, అవగాహన రాహిత్యంతో వ్యవహరిస్తూ సొంత సామాజిక వర్గానికి అందర్నీ దూరం చేస్తున్నారన్నారని మండిపడ్డారు. గతంలో ఎంతో మంది శెట్టిబలిజ సామాజికవర్గం నుంచి మంత్రులుగా పనిచేశారని, అయితే వారు చాలా హుందాగా వ్యవహరించేవారని, నువ్వు అయితే దిగజారి ప్రవర్తిస్తున్నావని దుయ్యబట్టారు. అమలాపురానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి తొలిసారిగా గెలవడమే కాదు.. సామాజిక సమీకరణాల్లో ఏకంగా మంత్రి పదవిని సొంతం చేసుకున్నారు. అమలాపురం నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యే అయిన అయితాబత్తుల ఆనందరావు మంత్రి పదవి ఆశించారు కానీ ఆయనకు దక్కలేదు.. దీనిపై కొంత అసంతృప్తిలో ఉన్న ఆనందరావు, మంత్రి సుభాష్‌ల మధ్య పెద్దగా సత్సంబంధాలు లేవనే చెప్పవచ్చు. తన నియోజకవర్గంలో కొన్ని వ్యవహారాల్లో మంత్రి సుభాష్ పెత్తనం కొనసాగుతోందని ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని వినిపిస్తోంది. అయితే మంత్రి సుభాష్ దీనిని పలుస్లార్లు కొట్టిపడేశారు. అమలాపురం మున్సిపాలిటీలో జరుగుతోన్న అభివృద్ధి పనులకు సంబందించి మాత్రం ఎమ్మెల్యే వర్గీయులకు, మంత్రి సుభాష్ వర్గీయులకు మధ్య అంతర్గత పోరు మాత్రం నడుస్తోందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నాడంటూ కొంత మంది విజిలెన్స్ కు కంప్లైంట్ చేయడం వెనుక మంత్రి ఉన్నారని, దీనికి బలం చేకూరేలా వైసీపీ నేత తాజాగా సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించాడన్న ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అయితే ఈ ఎపిసోడ్‌లో టీడీపీ ఎమ్మెల్యే అయితాబత్తులు ఆనందరావు సైలెంట్‌గా ఉండడం గమనార్హం..

# అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17, **(భారత శక్తి ప్రతినిధి)**
తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే



అవకాశం లేకుండా పోయింది. అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అతెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఅఉ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది. ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు. అంతేకాకుండా సాధారణ ప్రయాణికులు సైతం నేరుగా టికెట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రిజర్వేషన్ టికెట్ బుకింగ్ లో ఆధార్ అథెంటికేషన్ లేకపోవడంతో కొంతమంది ఎక్కువగా టికెట్స్ బుక్ చేసుకుని ఇతరులకు బ్లాక్ లో అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమస్యలను నివారించడానికి కొత్తగా ఈ నిబంధనలు తీసుకొచ్చింది.

# నంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,(భారత శక్తి) సెప్టెంబర్ 17 : నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకుఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు పట్టణంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులకు, సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ పురస్కారం అందుకున్న ముప్పాళ ్ల గ్రామ పంచాయతీని సందర్శించిన జాతీయ మీడియా ప్రతినిధి బృందం

విజయవాడ, సెప్టెంబర్, 17(భారత శక్తి ప్రతినిధి):
రెండవ రోజు పర్యటనలో భాగంగా, జాతీయ మీడియా ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు బ్లాక్‌లోని ముప్పాళ్ల గ్రామ పంచాయతీని సందర్శించింది. ముప్పాళ్లను భారత రాష్ట్రపతి సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత విభాగంలో 2022–23లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ పురస్కారంతో సత్కరించారు.
జిల్లా గ్రామ పంచాయతీల ఇన్‌చార్జ్ శ్రీమతి లావణ్య మరియు గ్రామ కార్యదర్శి సాయి కుమార్ పంచాయతీ పరిపాలన పరమైన విధి విధానాలు గురించి ప్రతినిధి బృందానికి వివరించారు. ముప్పాళ్ల పాలనపరమైన నమూనా ఆరోగ్యం, రెవెన్యూ, సంక్షేమం, ఇంజనీరింగ్, వ్యవసాయం, ఉద్యానవనం, ఐసిడిఎస్ మరియు విద్యుత్ వంటి వివిధ విభాగాల నుండి సహాయకుల అంకితభావంతో కూడిన బృందంతో సహకారంతో నిర్మించబడింది. ప్రతి విభాగం సమాజానికి సేవలను అందించడంలో దాని పాత్ర గురించి అంతర్దృష్టులను పంచుకుంది.
కీలకమైన సామాజిక సంక్షేమ కార్యక్రమాలు.
ముప్పాళ్ల గ్రామ పంచాయతీ స్థానిక జనాభాకు ప్రయోజనం చేకూర్చేలా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది.
వాటిలో కీలకమైనవి కొన్ని కార్యక్రమాలు ఈ కింది విధంగా ఉన్నాయి:
- సామాజిక సంక్షేమ ఫించన్లు: అర్హులైన పౌరులకు ఫించన్లు అందించడం.
- తల్లికి వందనం: పిల్లల చదువు కోసం ఆర్థిక సహాయం.
-ఫసల్ భీమా యోజన: రైతుల కోసం పంట బీమా.
- మాతృ వందన యోజన: ప్రసవాలు సురక్షితంగా జరిగేలా చూసుకోవడం మరియు ప్రసవం తర్వాత ఆర్థిక సహాయం అందించడం.
- పోషణ్ మహాన్: పాలిచ్చే తల్లులు మరియు పిల్లలకు పోషకాహార మద్దతు.
- జల్ జీవన్ మిషన్: సురక్షితమైన తాగునీటి లభ్యతను నిర్ధారించడం.
- ప్రజా పంపిణీ వ్యవస్థ : గృహావసరాలకు ఉచిత బియ్యం మరియు కిరణా వస్తువులు.

P4 పథకం & వాట్సాప్ పాలన:
గ్రామంలో స్థిరపడిన కుటుంబాల ద్వారా నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వ చొరవ అయిన P4 – పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ పథకం యొక్క లబ్ధిదారులతో కూడా మీడియా ప్రతినిధి బృందం సంభాషించింది. ఈ పథకం గ్రామంలో ఎలా అమలవుతుంది. అవసరంలో ఉన్నవారికి కీలకమైన సహాయాన్ని ఏ విధంగా అందిస్తుందో ప్రతినిధి బృందం తెలుసుకుంది.
అదనంగా, ప్రతినిధి బృందం వాట్సాప్ ద్వారా కుల, ఆదాయం, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, భూమి రికార్డులు మరియు మరిన్నింటితో సహా దాదాపు 600 సేవలను అందించే రాష్ట్ర సాంకేతికత ఆధారిత చొరవ అయిన మన మిత్రను గురించి కూడ తెలుసుకున్నారు. ఈ డిజిటల్ గవర్నెన్స్ మోడల్ గ్రామస్తులు అవసరమైన సేవలను పొందడాన్ని సులభతరం చేస్తోంది.
క్షేత్ర స్థాయి పాలన, కమ్యూనికేషన్ మద్దతు
ముప్పాళ్ల గ్రామ పంచాయతీ అనేక కమిటీల ద్వారా బలమైన దిగువ స్థాయి పాలనను పెంపొందించింది. ప్రతి కమిటీ నిర్దిష్ట సమాజ అవసరాలను తీరుస్తుంది:
గ్రామ రక్షణ కమిటీ: సమాజంలోని వివాదాలను పరిష్కరిస్తుంది
మహిళా రక్షణ కమిటీ: మహిళల భద్రత మరియు హక్కుల గురించి అవగాహన పెంచుతుంది.
కుటుంబ సలహా కమిటీ: కుటుంబ సంబంధ సమస్యలను పరిష్కరిస్తుంది. వాటి విలువలను కాపాడేలా సలహా ఇస్తుంది.
విపత్తు సహాయ కమిటీ: వరదలు, భారీ వర్షాలు లేదా ఇతర విపత్తుల సమయంలో అత్యవసర ప్రతిస్పందనలను సమన్వయం చేస్తుంది.
ఆరోగ్య శిబిరాలు %ౘ% అగన్‌వాడీ కేంద్రాలు: గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలు మరియు పోషకాహార మద్దతును అందిస్తుంది.
పారిశుధ్యం మరియు పర్యావరణ చొరవలు: పర్యావరణ పరిరక్షణ కోసం క్రమం తప్పకుండా పారిశుధ్యం మరియు చెట్లను నాటడం నిర్ధారిస్తుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన: మొత్తం గ్రామానికి సౌరశక్తి ప్రాజెక్టును అమలు చేయాలని యోచిస్తోంది. ఈ ప్రతినిధి బృందం ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరం గ్రామాన్ని సందర్శించింది, అక్కడ గ్రామీణ పారిశుధ్య సవాళ్లను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మ్యాజిక్ డ్రెయిన్ అనే కార్యక్రమాన్ని వారు పరిశీలించారు.
ఈ వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న డ్రెయిన్ వ్యవస్థ సహజ పదార్థాలను వాడి నిర్మించారు. భూగర్భ జలాలను రీఛార్జ్ చేస్తుంది మరియు పారిశుధ్య ఖర్చులను తగ్గిస్తుంది, ఇది దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు మరియు ఇతర పారిశుధ్య సంబంధిత సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.
ఈ పర్యటనలో అసిస్టెంట్ డైరెక్టర్ తోట చందన, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది, స్థానిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి పై
# దసరా ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి



అమరావతి సెప్టెంబర్ 17,(**భారత శక్తి ప్రతినిధి**)

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వైభవంగా జరిగే శ్రీ కనకదుర్గమ్మ వారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్వహించేందుకు దాదాపు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈరోజు నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రికను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి దేవాదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి ప్రసాదాలను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి అందజేశారు.

తరువాత మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లు గురించి అధికారులు, అర్చక బృందం నుండి సమగ్ర సమాచారం సేకరించారు. భక్తులు భారీగా విచ్చేసే దృష్ట్యా, వారి భద్రత, సౌకర్యాలు, శ్రద్ధాభక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తరువాత మంత్రి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనానాయక్, ఇతర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిప్రదక్షిణ మార్గం, క్యూలైన్ వ్యవస్థ, వైద్యశిబిరాలు, తాగునీరు, శానిటేషన్, రవాణా సౌకర్యాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి తగు మార్గదర్శకాలు జారీ చేశారు. మంత్రి ఆనం మాట్లాడుతూ "విజయవాడలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహోత్సవాలు అని కొనియాడారు. ప్రతి భక్తుడు అమ్మవారి ఆశీర్వాదం సులభంగా పొందేలా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుంది అని తెలిపారు. అలాగే మూల నక్షత్రం రోజున విజయదశమి నాడు ప్రతి భక్తుడికి ఉచిత ప్రసాదం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇతర ప్రాంతాలనుంచి భక్తులకు రవాణా ఏర్పాటు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కూడా మంత్రి ఆదేశించారు. ఈ నవరాత్రులు సకల జనులకు శ్రేయస్సు, ఆనందం కలిగించాలి" రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# 16 స్థానిక ఎన్నికల కోసం జంబో కమిటీలు



హైదరాబాద్, సెప్టెంబర్ 17,(**భారత శక్తి ప్రతినిధి**)

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర పీసీసీ పదవులపై దృష్టి సారించింది. డీసీసీని బలోపేతం చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రణాళిక ప్రకారంగా ఆచితూచి అడుగులు వేస్తుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దాదాపుగా రెండేళ్ల దగ్గర పడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పార్టీ పదవులు నామినేషన్లపై పోస్టుల భర్తీపై పెద్దగా దృష్టి సారించలేదు.పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు క్షేత్రస్థాయిలో కష్టపడిన నేతలు కార్యకర్తలకు పదవులు దక్కకపోవడంతో వారిలో కొంత నిరుత్సాహం దాపురించింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కొందరికి నామినేషన్ పోస్టులు దక్కగా మిగతావారు కొంత నారా జ్‌గా ఉన్నారు.అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ను సభలు సమావేశాల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని వారిలో కొంత ఉత్సా హం నింపుతూ వచ్చారు. అప్పటినుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు నామినేషన్ల పదవులు పార్టీపదలో కోసం కళ్లలో ఒత్తులు వేసుకుని మరి ఎదురుచూస్తున్నారు. నామినేటెడ్ లేదా పార్టీ పదవులు దక్కుతాయనే వారిలో ఆశ కొట్టుమిట్టాడుతుంది. స్థానిక ఎమ్మెల్యేల ద్వారా అర్హులైన పార్టీ నాయకులు కార్యకర్తలకు పదవులు కేటాయించేందుకు ఇప్పటికే ఆయా మండలాల నుంచి పూర్తిస్థాయి జాబితాను పిసిసి తెప్పించుకుంది. జిల్లా రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేల సలహా మేరకు డీసీసీ కమిటీ, నామినేటెడ్ పదవుల భర్తీ కోసం వారి నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లో డిసిసి కార్యవర్గ కోరుకున్న సిద్ధం చేశారని పీసీసీ సైతం అట్టి కమిటీని అమోద ముద్ర వేసినట్లు విశ్వసనీయ సమాచారం. డిసిసి అధ్యక్షుని ఎంపిక మాత్రం ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలు కల్వకుర్తి, షాద్ నగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేర్లింగంపల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్, వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూరు, మేడ్చల్ జిల్లాలో మేడ్చల్, మల్కాజ్ గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జి నేతల నుంచి ఆశావహుల జాబితా ఇప్పటికే పీసీసీకి చేరింది. పీసీసీ కార్యాలయం నుంచి పార్టీ ముఖ్య నేతలు అభ్యర్థులకు సైతం ఫోన్లు చేసి వారి బయోడేటా వివరాలను సైతం కన్ఫామ్ చేసుకున్నట్లు సమాచారం.పార్టీ పదవుల ఎంపికలో ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాల తూర్పు పైనే ప్రత్యేక దృష్టి సారించింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, ఓసీ వర్గాలను డీసీసీ కమిటీలో స్థానం కల్పించింది. పార్టీ పదవుల ఎంపికలో ఎక్కడ నేతల మధ్య భేదాభిప్రాయాలు రాకుండా ఎంపీ, ఎమ్మెల్యే, నియోజకవర్గ, పార్లమెంట్ ఇన్చార్జి ల అభిప్రాయాలను క్రోడీకరించింది. ప్రధానంగా పార్టీ కోసం కష్టపడిన నేతలు, పార్టీని సమన్వయం చేస్తూ అధికారంలోకి తీసుకొచ్చేలా కృషిచేసిన నేతలకు పార్టీ పదవిలో ప్రయారిటీ దక్కనుంది. స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన టార్గెట్ గా డిసిసి కమిటీ ఎంపిక చేశారు.జిల్లాలో పార్టీ పదవులు ఎందుకు ఎంపిక చేసామో, అక్కడ క్షేత్రస్థాయి పార్టీ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల టాస్క్, భవిష్యత్తు వాటిని బలోపేతం చేసేందుకు డీసీసీ కమిటీ ఎంపిక అనంతరం కార్యవర్గానికి పీసీసీ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ పదవులు ఇలా కేటాయించనున్నారు. డిసిసి ప్రెసిడెంట్ తో పాటు ఈ దపా అసెంబ్లీకి వైస్ ప్రెసిడెంట్, స్పొక్స్ పర్సన్, ఇద్దరు జనరల్ సెక్రటరీలు, మండల పార్టీ అధ్యక్షుడుతో పాటు జనరల్ సెక్రెటరీ గ్రామస్థాయి కమిటీలు నియమించనున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీలు అమలు, ప్రజాపాలన, విద్య,వైద్యం, సంక్షేమ పథకాల అర్హులకు అందేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని పార్టీ నేతలంతా ఇకనుంచి క్షేత్రస్థాయిలో సంచరిస్తూ ప్రజలకు మరింత చెరువు అయ్యేలా నూతన కమిటీకి ప్రత్యేక టాస్క్ ఇవ్వనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామంటూ ఇటీవలనే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన సైతం చేశారు.దానిలో భాగంగానే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలకు భంగపాటు అయ్యేలా పిసిసి కొత్త ప్రణాళికలు రచిస్తుంది. రాష్ట్రంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు తమ పార్టీ ఖాతాలో వేసుకునేలా ఇప్పటికే క్షేత్ర స్థాయిలో డిసిసి జిల్లా ఇన్చార్జి,మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్తగా పార్టీ పదవులు వచ్చే నేతలకు ప్రధానంగా పార్టీ జెండా ఎజెండాపై పిసిసి అధ్యక్షుడు వివరించి ఆ దిశగా పార్టీని బలోపేతం చేసేందుకు ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి.

## మహిళా ఆరోగ్యం...
## పేదల సంక్షేమానికి పెద్దపీట
## -మంత్రి పొంగులేటి



ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి) సెప్టెంబర్ 17:తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో స్వస్త నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం అదే ఆవరణలో 21 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.తదనంతరం రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది అని పేర్కొన్నారు.మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్రం మహిళల ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు.

# పచ్చని పొలాల్లో ఇసుక మేటలు

అదిలాబాద్, సెప్టెంబర్ 17,,(**భారత శక్తి ప్రతినిధి**)

నిర్మల్ జిల్లాలో సాగునీటి అవసరాల కోసం నిర్మించిన చెరువుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో రైతులకు శాపంగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పంటలకు నీరు భూగర్భ జలాల పెంపు పశువులకు నీటి అవసరాల కోసం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువులు నిర్మించిన వాటి నిర్వహణ లేకపోవడంతో



చెరువులు తెగి కాల్వల కు గండ్లు ఏర్పడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.వర్షాలు కురిస్తే చాలు ఏ చెరువు ఎక్కడ తిరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని నీటి పాదాల శాఖ అధికారులు చెబుతున్నారు. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా 400 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో వర్షపు నీరును నిలువచేసి పంటల సాగు పశువుల దాహార్తి ఇచ్చేందుకు అప్పట్లో పంచాయతీరాజ్ నీటిపారుదల శాఖ చెరువులను నిర్మించింది.అయితే ఈ చెరువుల నిర్వహణను ప్రభు త్వం ఇటీవలే పంచాయతీరాజ్ నుంచి నీటిపారుదల శాఖకు బదులాయింపు చేసింది. జిల్లావ్యాప్తంగా 624 చెరువులు ఉండగా వీటిని నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో వర్షాలు కురిసి వరదలు వస్తే ఎక్కడ గండిపడి ఏ నష్టం చేకూర్చుందని భయం గ్రామ స్తులను ఆందోళనకు గురిచేస్తుందినిర్మల్ జిల్లాలో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన చెరువుల నిర్వహణపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ పనులను చేపట్టింది . 2018 2019 సంవత్సరాలు రెండు విడుదలగా జిల్లాలోని 240 చెరువులను మిషన్ కాకతీయ ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి మరమ్మత్తులు చేపట్టారు. ఈ నిధులతో కట్ట వెడల్పు చేయడం ఎత్తు పెంచడం అలుగు రిపేర్ తూము రిపేర్ కాలువల మరమ్మతులు వంటి పనులు చేపట్టినప్పటికీ అవి నాణ్యతగా చేపట్టకపోవ డంతో ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఆగస్టు సెప్టెంబర్ మాసాల్లో జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో మొత్తం 28 చెరువులకు గండిపడగా మరో 50 చెరువులు తాత్కాలికంగా బుంగలు లీకేజీలు ఏర్పడడంతో రైతు లు అప్రమత్తమై అలుగు తవ్వకాలు చేపట్టడం ఇసుక బస్తాలతో గండ్లు పూడ్చడంతో మిగతా చెరువులకు ప్రమాదం జరగలేదు. జిల్లాలోని నర్సాపూర్ మండలం దేవుని చెరువు కడ్తాల్ మండలంలోని పెద్ద చెరువు చాక్పల్లి చెరువు అందాపూర్ చెరువు కుబేర్ తానూరు లోకేశ్వరం కుంటాల సారంగాపూర్ తదితర మండలాలు చెరువులకు గండ్లు పడడంతో నీరు మొత్తం ఖాళీ అయిపోయింది.చెరువు వరద నీరు పంట పొలా లను ముంచెత్తడంతో పంట పొలాల్లో ఇసుకమేటలు వేయడం రహదారిపై ప్రవహిం చడంతో రహదారులు పూత గురికావడం తీవ్ర నష్టాన్ని కలిగించాయి జిల్లావ్యాప్తంగా సుమారు 2000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు తెలిపారు. 14 చోట్ల రోడ్లు ధ్వంసం అయ్యాయి. చెరువులు ప్రమాదకరంగా ఉన్నాయని మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు జిల్లా అధికారులకు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్న నిధుల లేమితో మరమ్మత్తులు చేపట్టడంతో భారీ నష్టం జరిగినట్టు అధికారులు తెలిపారు.తెగిపోయిన చెరువులను మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ప్రస్తుతం గండ్లు పూడ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులకు ఈ వాహనాకాలంలో పంటలు కోల్పోయే ప్రమాదం ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు పంట పొలాలు కూతకు గురికావడం ఇసుక మేటలు మడ్డిదిబ్బలు పెట్టడంతో వాటిని తొలగించేందుకు అదనంగా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరువుల కింద వేలకు వేలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే గండ్లు పడి పంట మొత్తం నాశనం కావడంతో తమ పరిస్థితి ఏం కావాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గండ్లను పూర్తి చెరువులను మరమ్మత్తు చేసి నష్టపోయిన రైతులకు 25000 చెల్లించాలని జిల్లా రైతులు .కోరుతున్నారు.

## అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయండి ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 17: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ని బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెక్రటేరియట్లో కలిసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి .


తానూరు మండలంలోని జరీబి గ్రామానికి వెళ్ళటానికి ఉన్న లో లెవల్ బ్రిడ్జి ని హై లెవెల్ బ్రిడ్జిగా చేయాలని మరియు జరి బి తండా నుండి ఆర్ అండ్ బి జేఎస్ రోడ్డు వరకు బీటి రెన్యువల్ చేయాలనీ ఈ విషయం పై జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు. ఈ విషయం తమరికి చెప్పానని చెప్పటం జరిగింది. ముధోల్ నియోజకవర్గం లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.మంత్రి సీతక్క ఈ విషయం చెప్పటం జరిగింది. గత వారం రోజుల క్రితం దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ తో సీఎం సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసాము, సమ్మక్క సరళమ్మ దేవాలయానికి నిధులు అదే విధంగా శ్రీ బాసర జ్ఞాన సరస్వతి దేవి దేవాలయం యొక్క మాస్టర్ ప్లాన్ కోసం నిధులు మరియు రాబోయే పుష్కరలకు నిధులు మంజూరు గురించి ముఖ్య మంత్రి సమావేశం ఏర్పాటు చేసారు దీని పై త్వరలోనే ప్రోసిడింగ్ కూడా వెళ్లే అవకాశం ఉందని చెప్పారు.మాజీ శాసనసభ్యులు వెంట ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ హైమద్ మరియు మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సాగర బాయి రాజన్న ఉన్నారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ సెప్టెంబర్ 17,,(**భారత శక్తి ప్రతినిధి**)

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి



అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.అలాగే తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు.

## మధుయాష్కిగౌడ్‌కి సీఎం రేవంత్ రెడ్డి పరామర్శ

- ఫోన్ చేసి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న సీఎం..
- మధుయాష్కిగౌడ్ గారు అస్వస్థతకు గురైనప్పటి నుంచి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసిన సీఎం గారు
- సీఎం గారికి కృతజ్ఞతలు తెలిపిన మధుయాష్కిగౌడ్



ఎల్బీనగర్ సెప్టెంబర్ 17: భారత శక్తి
అస్వస్థతకు గురై గచ్చిబౌలిలోని %ూా×+% ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కి సీఎం రేవంత్ రెడ్డి గారు ఫోన్ చేశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన కారణాలను తెలుసుకున్నారు.
నిన్న సెక్రటేరియట్ లో మధుయాష్కీ గారు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న సీఎం గారు.. వెంటనే స్పందించి ఏఐజి ఆస్పత్రిలో చేరేంత వరకు వారి సిబ్బంది, అధికారులకు సూచనలు చేసి మానిటరింగ్ చేశారు. ఏఐజి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గారితోనూ సీఎం గారు మాట్లాడి.. మధుయాష్కీ గారికి అందిస్తున్న చికిత్స పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. ఈ క్రమంలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గారు కూడా మధుయాష్కి గారికి అన్ని రకాల పరీక్షలను నిర్వహించి చికిత్సను అందించారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం సీఎం రేవంత్ గారు నేరుగా మధుయాష్కి గారికి ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి.. పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి మధుయాష్కి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారు, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ గారు, దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వాకిటి శ్రీహరి గారు, ప్రభుత్వ సలహా దారు వేం నరేందర్ రెడ్డి గారు, తదితర రాజకీయ ప్రముఖులు ఫోన్లో పరామర్శించారు. ఏఐజి చికిత్స పొందుతున్న మధుయాష్కి గౌడ్ ని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు , ప్రొఫెసర్ కంచె ఐలయ్య , ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు, పి. వినయ్ కుమార్ , మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్రి అనిల్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్ రెడ్డి రాంరెడ్డి , వక్ఫ్ బోర్డు చైర్మన్ అజమతుల్లా, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు , పలువురు నాయకులు పరామర్శించారు.

## తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం



ఎల్బీనగర్, సెప్టెంబర్ 17 (భారత శక్తి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్వస్థ నారి శక్తి కుటుంబ అభియాన్" ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో భాగంగా, బుధవారం, ఎస్ఆర్కేపురం యూపీహెచ్సీ సెంటర్, పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో మహిళలు, పిల్లలు ఆర్కేపురం కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన డాక్టర్ పాపారావు, అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ రంగారెడ్డి జిల్లా. డాక్టర్ గీత, డిప్యూటీ డిఎంహెచ్ఓ, రంగారెడ్డి జిల్లా, ప్రజలకు ఈ శిబిరంలో వైద్యసేవలందిచిన డాక్టర్ సాయికిరణ్,డాక్టర్ కుసుమ మరియు వైద్యసిబ్బందిని అభినందించారు.ప్రత్యేక అతిథులుగా చిలుకా ఉపేందర్ రెడ్డి (రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు) రాధా ధీరజ్ రెడ్డి (కార్పొరేటర్, శ్రీరామకృష్ణపురం) పాల్గొన్నారు. కాలనీ సంఘం తరపున ఏ.సాయికుమార్ (ప్రెసిడెంట్), కె. శ్యామ్ సుందర్ రావు (జనరల్ సెక్రటరీ), పెద్దలు కె. రామారావు, బి. వెంకటేశ్వర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.అలాగే వైద్య సిబ్బంది రంజిత్‌కుమార్, విజయేందర్ రెడ్డి, ప్రదీప్, నీరజ, జ్యోతి, కరణ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న కాలనీ ప్రజలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 17 (భారత శక్తి):
భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా "చైతన్య భారతి ఫౌండేషన్" ఆధ్వర్యంలో యువమోర్చ నాయకులు పంతంగి రంజిత్ కుమార్, భద్రి ఆధ్వర్యంలో సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ లో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు.బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్ కుమార్ ముఖ్య వక్తగా తెలంగాణ విమోచన దినోత్సవం, నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండాను ఆరెస్సెస్ పెద్దలు నరసింహారావు ఆవిష్కరించి తదుపరి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు పేరాల శేఖర్ జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు, ధీరజ్ రెడ్డి, ఆర్కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సేవా పక్వాడా కో కన్వీనర్ కరుణ విచ్చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బెంగరబోయిన సురేష్ , స్వరూప, బీజేపీ నాయకులు సిద్దు, జంగయ్య , గజ్జల కృష్ణ, సాగర్, రామారావు, ప్రవీణ్, సురేపల్లి శ్రీకాంత్, వెంకట్, చంటి, స్వామి,ప్రదీప్, మామిడి శ్రీకాంత్,సాతెల్లి సాయి,రాజేష్, గణేష్,అర్జున్, నాంపల్లి మహేష్,నందు,రాఘవ, సురేష్ మహిళా నాయకురాళ్లు శ్వేత, త్రివేణి, వరలక్ష్మి,శారద, అనిత, దామ రాకేష్ యాదవ్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

## హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్(బాలన్న) ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు





.ఎల్బీనగర్ : భారత శక్తిఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్, లో భారతరత్న డాక్టర్ బి.ఆర్..అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జే.ఏ.సీ...చైర్మన్ బేర బాలకిషన్(బాలన్న) ఆధ్వర్యంలో లింగోజిగూడ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెంకటరమణ, ఆర్ జగదీష్. నాగరాజ్ అశోక్.. చౌదరి పెంటయ్య ఆనంద రాజ్.. పార్షపు.. శ్రీధర్, మాల సంఘాల నాయకులు.. ఆందోళనలు నిరసనలు చేసారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. దాదాపు రెండు గంటల పాటు జరుగుతున్న ఆందోళనలో హుటా హుటిన ఎల్బీనగర్ ఏ.సి.పి కృష్ణయ్య.. సరూర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి తన బలగాలతో ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నాయకులను.. అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి... ఆందోళనకారులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.. లింగోజిగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను మా యొక్క సంఘం సభ్యులే వెతికి పట్టుకొని పోలీసులకు అప్ప చెప్పారని.. మాల సంఘాల నాయకులు పోలీసులకు తెలిపారు.... అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లిఖిత పూర్వకంగా చేసిన ఫిర్యాదును... ఏ.సీ.పి కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి..కి..అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి జగదీష్ , నాగరాజు,లతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేసి చైర్మన్ బేర బాల కిషన్ పోలీసులకు అందజేశారు... దుండగులను కచ్చితంగా శిక్షిస్తామని. చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని.. ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎల్బీనగర్ ఏ.సీ.పీ కృష్ణయ్య మాల సంఘాల నాయకులకు భరోసా ఇచ్చారు...

## ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్



ఖమ్మం ప్రతినిధి,(భారత శక్తి),సెప్టెంబర్ 17:
ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది.
ఖమ్మం రూరల్ మండల పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన పలు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండాపురం, తల్లంపాడు, ఎం.వి. పాలెం, మంగళగూడెం, కామంచికల్, గోళ్ళపాడు, పల్లెగూడెం తదితర గ్రామాలకు ఈ సాయం అందింది.

## ఎద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన..డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



ఖమ్మం ప్రతినిధి,(భారత శక్తి ) సెప్టెంబర్ 17:
పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు.
రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి, నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.
తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడి తో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఎస్సీ, ఎస్టి, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26 సంవత్సరంలో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు.అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్, టేకులపల్లికి చెందిన టీజిఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 17 (భారత శక్తి):
ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనపై లింగోజీగూడలో నిరసన కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే ఎల్బీ నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే దళిత సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని శాసన సభ్యులు సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి



హైదరాబాద్, సెప్టెంబర్ 17,: భారతి శక్తి,
హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతను కూడా జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు గోదాం వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.

## పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,(భారత శక్తి) సెప్టెంబర్ 17 :
నర్సాపూర్ జీ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, అవగాహన కల్పన కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, రోగుల అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, సూపరింటెండెంట్ గోపాల్ సింగ్, డా. ప్రమోద్ చంద్ర రెడ్డి, వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : ములుగు మునిసిపాలిటీ పరిధిలోని గట్టమ్మ ఆలయం వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం ములుగు మండలం ప్రేమ్ నగర్ గ్రామానికి చెందిన శ్రీను ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రోడ్డు ప్రమాదానికి గల కారణాలను సేకరిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబురాలు

**- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క**



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (భారత శక్తి ) : బుదవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణం లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు.
వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ లో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, సెప్టెంబర్ 17: ప్రపంచ సృష్టికర్త విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 329/ 2021 ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విసిగ్నాచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ కి విశ్వబ్రాహ్మణ మండల పురోహితులు మోడేపల్లి రామకోట చారి వజ్రాల రాధ కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం 200 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని, సృష్టికి మూలమైన విశ్వకర్మ భగవానుని ఐదు వృత్తి ల వారు తమ కుల దైవంగా కొలుస్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాటికొండ రవి చారి, జిల్లా నాయకులు పోడకండ్ల తుకారం చారి, జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి, మండల గౌరవ అధ్యక్షుడు చిట్యాల రాజయ్య చారి, మండల నాయకులు రావుట్ల లక్ష్మీనారాయణ చారి, బంగారు అప్పలా చారి, చిట్టి నోజు సతీష్ చారి, చిట్టోజు కృష్ణమాచారి, తాటికొండ పుల్లయ్య చారి, తాటికొండ కోటేశ్వరరావు చారి, నంచర్ల నరసింహారావు చారి, మోడేపల్లి విశ్వబ్రాహ్మాచారి, వీరబ్రాహ్మణ చారి, ఉల్లి లక్ష్మీనారాయణ చారి,రామడుగు సైదాచారి వెగ్గల వెంకటేశ్వర చారి, సూరోజు పుల్లాచారి, మహిళా మండల అధ్యక్షురాలు చిట్టి నోజు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి, పంతంగి రమాదేవి, మండల నాయకురాలు చిట్టోజు దుర్గ, అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 17:
సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన సోమ చిన్నయ్య కి అనారోగ్య కారణంగా మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 1,50,000/- ల ఎల్ ఓ సి.ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి. సత్యనారాయణ గౌడ్, నాయకులు మల్లికార్జున్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సరికెల గంగన్న, శివకర్, భోజన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

### జెండాను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్17:
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ముందుగా అదాలత్ సర్కిల్లోని అమరవీల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం హన్మకొండ జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదుపరి జిల్లా అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిడబ్ల్యూఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పేయి, కడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బీజేపీ నాయకులు



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 17:
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.
ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా దేశానికి ప్రధానిగా, అంతకు ముందు గుజరాత్ రాష్ట్రనికి ముఖ్య మంత్రిగా ఎనలేని సేవలు చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడుతున్న మోదీ ఆయురాగ్యాలతో నిండు నూరేళ్లు ఈ దేశానికి సేవ చేయాలని ఆయనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త దేశ సేవలో పునరంకితం కావాలని కోరడం జరిగింది. ఆయన జన్మదిన సందర్భంగా కామారెడ్డి బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందని, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడటం సంతృప్తినిస్తుందని అన్నారు. రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి సమస్యలు ఉండవని అందరూ రక్తదానం చేయటానికి ముందుకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



మణుగూరు, సెప్టెంబర్ 17 (భారతశక్తి):
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం (ప్రజా భవన్) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణ నిరంకుశత్వాన్ని తెంచుకుని అఖండ భారత దేశంలో కలిసిన రోజే ప్రజా పాలన దినోత్సవం అన్నారు. తెలంగాణకు స్వేచ్ఛను ప్రసాదించడంలో మన స్ఫూర్తి నాటి సాయుధ పోరాటమే. మా ఆలోచన, మా ఆచరణ ప్రతీది ప్రజా కోణమే అందుకే ఈ శుభ దినాన్ని ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలని ఆశించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని తెలంగాణలో 24 లక్షల ఎకరాలను ప్రజా పాలన ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు చెందే విధంగా సంస్కరణల ద్వారా అందజేసిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చింది అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, అనుబంధ సంఘాల నాయకులు, మండలం ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### స్వచ్ఛ భారత్- స్వచ్ఛత హి సేవా పై అవగాహన ర్యాలీ



మణుగూరు, సెప్టెంబర్ 17 (భారతశక్తి):
స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు 15 రోజుల పాటు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు అన్నారు. బుధవారం స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమంపై సుందరయ్య నగర్ లోని రైస్ మిల్లు సమీపంలో చెత్త కుప్పలు వేసే దగ్గర శుభ్రం చేసి అందంగా రంగురంగుల ముగ్గులు వేసి సానికులకు స్వచ్ఛత -హి సేవా గురించి అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ సిబ్బంది చెత్త డబ్బాలు ప్రతి ఏరియాలో పెట్టారని వాటిలో మాత్రమే చెత్త వేయాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ళూరి శ్రీనివాసరావు, ఎంపిఓ పి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ అద్దంకి నరేష్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో పూల మార్కెట్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా పాల్గొన్న మెప్మా సిబ్బంది, ఆర్పీలు, టిఎంసిలు, సీఓలు, విలేకరుల చేత స్వచ్ఛత హి సేవా గురించి సంవత్సరంలో 100 గంటలు స్వచ్ఛత సేవా కార్యక్రమాలకు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతగా ఉండే విధంగా చూసుకోవడం మనందరి బాధ్యతని తెలియజేశారు. గ్రామ స్థాయి నుండే పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించటమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామన్నారు. సమాజం మొత్తాన్ని భాగస్వాములను చేసేలా పక్షం రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 17: సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి చుక్కాపూర్ మాచారెడ్డి పిడబ్ల్యుడి రోడ్డు వరకు గల బండ రామేశ్వరంపల్లి రోడ్డు మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తెగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని నిధులతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించినారు ఈ కార్యక్రమములో ఈఐ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే. శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

## రోకటి సురేష్ కు నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 17: కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోకటి సురేష్ దశదిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు, బి ఆర్ ఎస్ నాయకులు వెంకట్ లాల్, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనిశెట్టి నర్సయ్య, యాసా రామారావు, పోతగాని వెంకట రమణ, రోకటి శ్రీను, వడ్డే వెంకట నారాయణ, బండి లక్ష్మినారాయణ మరియు గుండేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో శెట్టి రంగారావు మాట్లాడుతూ.... జూలురుపాడు మండలం పాలకొల్లు గ్రామానికి చెందిన కీర్తి శేషులు రోకటి వీరయ్య కుమారుడు రోకటి సురేష్ వారి తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని అనేక పదవులను చేసి గ్రామ ప్రజలను మరియు మండల, నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో వుండేవారని రోకటి సురేష్ మరణం మనందరిని కలచివేసిందని ఈ సందర్భంగా వారికి జోహార్లు అర్పిస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు హాజరయ్యారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 17:
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదే



మణుగూరు సెప్టెంబర్ 17(భారతశక్తి):
నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదేనని తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం హమాలీ కార్యాలయం నుండి ర్యాలీగా పూల మార్కెట్ సెంటర్ కు చేరుకొని వీర తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వార్షికోత్సవ సభను మణుగూరు సిపిఐ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సిపిఐఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం, వెట్టి చాకిరి చేసి, దున్నేవాడిదే భూమి కావాలని ఎర్రజెండా నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతాంగ వీరోచిత పోరాటం చేసింది కమ్యూనిస్టులేనని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4వేల మంది అమరులయ్యారని దీని ఫలితంగానే భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. పోరాటంలో పాల్గొని త్యాగాలు చేసిన సమరయోధులకు పెన్షన్లు నిరాకరించిన బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందుదామనుకున్న బిజెపికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగానే వెట్టిచాకిరీ రద్దు, భూసంస్కరణ చట్టం అమలు జరిగిందన్నారు. కమ్యూనిస్టులు నాయకత్వం వహించిన తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని మండిపడ్డారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల అరాచకాలు, ఆగడాలు సహించలేని సాధారణ ప్రజల సైతం బందూకులు చేతబట్టి సాయుధ పోరాటం చేసి భూస్వామ్య వ్యవస్థ మెడలు వంచారని గుర్తు చేసారు. మహత్తరమైన సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4వేల మంది తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. వెట్టి చాకిరి వ్యవస్థ రద్దుకై పౌర ప్రజాస్వామిక హక్కుల సాధనకై సాగిన ఈ మహోజ్వలమైన ఉద్యమ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని అన్నారు. కౌలు రైతులు సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని తెలిపారు. ఇంతటి సాహసం, అమరత్వంతో కూడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఉద్యమంలో పాల్గొనని బిజెపి ఇవ్వాలా ఇది హిందూ, ముస్లిం మధ్యల జరిగిన సంఘర్షణగా చిత్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూస్వాముల ప్రయోజనాలు కాపాడటం కోసం ప్రజలపై అణచివేత కొనసాగించటం కోసం మాత్రమే రజాకార్ల సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్న ఈ చరిత్రపై తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తూ సినిమాల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాద శక్తులపై తమ భావాజాల పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఐ ఎం సీనియర్ నాయకులు, కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, చల్లా సాంబయ్య, సోమిరెడ్డి, అంజి, రమేష్, చిన్న, సత్యనారాయణ, పుట్ట మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి, మోహన్‌బాబుల కుమారులే కాదు.. ఎవరైనా హీరోలు కావొచ్చు: మంచు మనోజ్



ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అన్నారు. ఆయన కీలకపాత్రలో నటించిన 'మిరాయ్' ఇటీవల విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో మనోజ్ మాట్లాడారు.

"ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నా బిడ్డ మహవీర్ లామా పాత్రలో అదిరిపోయాడని ఆమె అనడం నాకు పెద్ద ప్రశంస. అలాగే మా అక్క నుంచి కూడా నాకు ప్రశంసలు దక్కాయి. ఈ సినిమాను మా కుటుంబసభ్యులతో పాటు చూడడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం"

"నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుకున్నారు. ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని ధైర్యంగా చెబుతాను. ఇండస్ట్రీలో విశ్వప్రసాద్ లాంటి నిర్మాతలు ఎవరూ ఉండరు. ఏ సినిమానైనా రాజీ పడకుండా చేస్తారు. త్వరలో 'రాజసాబ వస్తోంది. ఆ సినిమా రికార్డులు తిరగరాస్తుంది. థియేటర్స్‌కు జనాలు రారు అని ఈమధ్య అంటున్నారు. కానీ, మంచి సినిమా చేస్తే తెలుగు వారు ఎప్పుడైనా ఆదరిస్తారని మరోసారి రుజువైంది" అని మనోజ్ తెలిపారు.

ఇటీవల హిట్ అందుకున్న సినిమాల గురించి మాట్లాడుతూ.. "సుందరకాండ సూపర్ హిట్ అయింది. తర్వాత యూట్యూబర్ మౌళి 'లిటిల్ హార్ట్స్'తో బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి ) కొడుకే కాదు.. ఎవరైనా హీరో అవ్వొచ్చని మౌళి నిరూపించాడు. మౌళి నీకు మాట ఇస్తున్నా.. నీ సినిమాలో ఎప్పుడు విలన్ పాత్ర ఉన్నా నేను చేస్తాను. 'లిటిల్ హార్ట్స్' తర్వాత మా 'మిరాయ్' వచ్చి సంచలనం సృష్టిస్తోంది. మాతో పాటే 'కిష్కింధపురి' వచ్చి విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్ అందుకోవచ్చని నిరూపించాం. మా అక్క నటించిన 'దక్ష' సినిమా విడుదల కానుంది. అది హిట్ కావాలని కోరుకుంటున్నాను. ఆ తర్వాత నా అన్నయ్య పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ 'ఓజీ' వస్తోంది. ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి చాలా చాలా మర్చిపోలేనిది. రాసిపెట్టుకోండి 'ఓజీ' సరికొత్త రికార్డులు సృష్టిస్తుంది" అని తెలిపారు.

ఇక తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడుతూ.. డేవిడ్ రెడ్డితో రానున్నట్లు చెప్పారు. అది బ్రిటిష్ కాలంలో జరిగిన పెద్ద యాక్షన్ స్టోరీ అని అన్నారు. దీని తర్వాత 'అబ్రహం లింకన్', 'రక్షక్' చేస్తున్నట్లు తెలిపారు.

# 'దయచేసి నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేయొద్దు..': మహేశ్ బాబు ఆసక్తికర పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ). ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు.

"లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటులందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్.." అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది.

మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ () ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు

# అప్పటితో పోల్చితే ఇప్పుడు పవన్ కొంచెం నవ్వుతున్నారు



'ఓజీ'తో సినీప్రియుల్ని అలరించనున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఆయన టైటిల్ పాత్ర పోషించిన ఈ సినిమాని సుజీత్ తెరకెక్కించారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ఈనెల 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు ప్రియాంక మోహన్.

"'ఓజీ' చిత్రంతో రెండున్నరేళ్లుగా కలిసి ప్రయాణం చేస్తున్నా. దీని ద్వారా పవన్ కల్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం నాకు ప్రతిరోజూ అదృష్టమే. అందుకే ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఈ చిత్రాన్ని ప్రకటించాక దర్శకుడు సుజీత్ నాకు వీడియో కాల్‌లో ఈ కథ వినిపించారు. ఇందులో నేను కణ్మణి పాత్రలో కనిపిస్తాను. ఓజాస్ గంభీర జీవితాన్ని మలుపు తిప్పే పాత్ర ఇది. ఇప్పటి దాకా నేను చేసిన పాత్రల్లో నాకెంతో ఇష్టమైనది.. ప్రత్యేకమైనది ఇదే".

**ఇదే 'ఓజీ' కథ**

"అందరూ ఇది పూర్తిగా యాక్షన్ సినిమా అనుకుంటున్నారు. నిజానికి ఇందులో బలమైన ఫ్యామిలీ డ్రామా కూడా ఉంది. దాని చుట్టూనే యాక్షన్ ఓ భాగంగా ఉంటుంది. ఇది 1980-90లలో ముంబయి నేపథ్యంగా సాగే కథగా కనిపిస్తుంది. పవన్‌తో పాటు నా పాత్రను మలిచిన తీరు.. ఆహార్యం ఆ కాలానికి తగ్గట్లే ఉంటుంది.

చాలా స్వీట్ గర్ల్‌గా కనిపించే కణ్మణి.. గంభీర పాత్రతో గాఢమైన ప్రేమలో పడటం.. ఫలితంగా అతని జీవితం మలుపు తిరగడం ఈ సినిమాకి కీలకం. ఇమ్రాన్ హష్మీ పోషించిన ఓమీ పాత్రతోనూ నాకు సన్నివేశాలున్నాయి. మరి ఈ కథలో సంఘర్షణకు.. యాక్షన్‌కు కారణం ఎవరన్నది సినిమా చూసే తెలుసుకోవాలి".

**పెద్ద హోదాలో ఉన్న ఎంతో సాధారణంగా**

పవన్ కల్యాణ్ ఎన్నికల్లో గెలవడానికి ముందు సెట్లో ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండేవారు. పుస్తకాలు చదువుకుంటూ కనిపించేవాళ్లు. సెట్లోకి వచ్చే తన పార్టీ సభ్యులతో మాట్లాడుతుండేవారు. ఎన్నికల్లో గెలిచి, ఉప ముఖ్యమంత్రి అయ్యాక హ్యాపీగా ఉన్నారు. చాలా ప్రశాంతంగా.. మరింత బాధ్యతగా కనిపిస్తున్నారు. అప్పటితో పోల్చితే ఇప్పుడు కొంచెం నవ్వుతున్నారు. ఎక్కువగా ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. అంత పెద్ద హోదాలో ఉన్నప్పటికీ చాలా సింపుల్‌గానే ఉంటారు".

**పవన్ గురించి అప్పుడే విన్నా!**

"పవన్ కల్యాణ్ క్రేజ్‌కు అవధుల్లేవు. నేను బెంగళూరులో ఉన్నప్పుడే ఆయన క్రేజ్ గురించి నాకు తెలుసు. ఆయనతో కలిసి ప్రయాణం చేసిన తర్వాత నాకు అర్థమైంది.. నేను ఊహించిన దాని కన్నా ఇంకా ఎక్కువ క్రేజ్ ఉందని. అయితే పవన్‌కు ప్రజల్లో.. అభిమానుల్లో ఎంతటి క్రేజ్ ఉన్నా ఆయన ఒదిగే ఉంటారు. చాలా సామాన్యంగా ఉండటానికి ఇష్టపడతారు. సెట్లో అందర్నీ సమానంగా చూస్తారు. సింపుల్‌గా నేలపైనా.. మెట్లపైనా కూర్చోడానికి ఇష్టపడతారు. ఎప్పుడైనా సెట్లో ఆయనలా కింద కూర్చుంటే నేనూ వెళ్లి పక్కనే కింద కూర్చునేదాన్ని. నాకు పుస్తకాల గురించి చెప్పేవాళ్లు. అప్పుడప్పుడు రాజకీయాల గురించి మాట్లాడేవాళ్లు. తెరపైనా.. తెర వెనుకా ఆయన రియల్ హీరోనే".

# 'లవ్ సోనియా' నాకు మరో జీవితాన్నిచ్చింది



లవ్ సోనియా' విజయం నా జీవితానికి ఊహించని బహుమతిని ఇచ్చింది"ని అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. ఎంచుకున్న పాత్రలతోనే ప్రేక్షకుల్లో గుర్తుండిపోయే తారల్లో ముందు వరుసలో ఉంటుందీమె. తన నటనతో కట్టిపడేసే ఈ భామ.. 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇది విడుదలై ఇటీవలే ఏడేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రం గురించి పంచుకుంటూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది మృణాల్. "ఒక చిన్న పట్టణానికి చెందిన అమ్మాయిని నేను. వేలాది మందిలో ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసుకోవడం సంతోషంగా అనిపించింది. ఇది నా మొదటి చిత్రం మాత్రమే కాదు.. జీవితాలను మార్చే సినిమా ప్రపంచంలోకి నేను వేసిన తొలి అడుగు. 'లవ్ సోనియా' సినిమా సెట్లో ఉన్నప్పుడు నాకు కలిగిన భయం ఇంకా గుర్తుంది. ఇందులో నటించిన డెమి మూర్, రిచా చద్దా, మనోజ్ బాజ్‌పేయీ లాంటి నటులు ప్రతి రోజు కొత్తగా ఏదో ఒకటి నేర్పించారు. సెట్లో వీరందరి మధ్య విశాలమైన సముద్రంలో అతి చిన్న చేపలా భావించాను. కానీ ఈ చిత్రానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఎందుకంటే నాకు మాట్లాడే ధైర్యాన్ని, చిత్రపరిశ్రమలో మరో కుటుంబాన్ని, జీవితాన్ని ఇచ్చింది. ఈ ప్రయాణంలో మద్దతుగా నిలిచి ప్రేమను పంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆ పోస్ట్‌లో పేర్కొంది.

# కొత్తగా ఉన్నా ఆస్వాదిస్తున్నా



"చిత్రపరిశ్రమలో నేను ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ దాని కోసం వరుసగా సినిమాల్ని ఎంచుకుంటూ తొందరపడాలనుకోవట్లేద"ని అంటోంది అందాల తార కీర్తి సురేశ్. గ్లామర్ పాత్రలతో పాటు.. నాయికా ప్రాధాన్య చిత్రాలతో దక్షిణాదిలో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ భామ.. గతేడాది 'బేబీ జాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ మ్యాగజైన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో హిందీలో నటించడం గురించి మాట్లాడింది. "ఇది నా కెరీర్‌లో మరో ఉత్తేజకరమైన అధ్యాయం. నన్ను సవాలు చేసే పాత్రలు, కథల కోసం బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టాను. ఇక్కడ పనిచేసే విధానం, వారి సంస్కృతి ఇవన్నీ కొత్తగా ఉన్నాయి. వాటన్నింటి గురించి తెలుసుకుంటూ.. కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నా" అని అంది. నటనను వృత్తిగా ఎంచుకోవడం గురించి చెప్తూ.. "చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టే ముందు మా నాన్న గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేయాలని పట్టుబట్టారు. నేను కూడా దానికి అంగీకరించాను కానీ.. నటనపై ఉన్న ఆసక్తితో చదువులో ఫ్యాషన్ డిజైనర్ కోర్సును ఎంచుకున్నా" అని చెప్పుకొచ్చింది కీర్తి. ప్రస్తుతం ఈమె ఖాతాలో 'రివాల్వర్ రీటా', 'కన్నెవెడి' తదితర చిత్రాలున్నాయి.

# కలల ప్రపంచంలో జీవిస్తాడు తిరువీర్



తిరువీర్, టీనా శ్రావ్య జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'ది గ్రేట్ ప్రి వెడ్డింగ్ షో'. మాస్టర్ రోహన్ ముఖ్య పాత్ర పోషించారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ అగరం, అస్మితారెడ్డి బాసిని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు శేఖర్ కమ్ముల సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఇదేన్నా... మా ఊళ్లో రమేశ్ ఫొటో స్టూడియో...', 'ఈ మండలం మొత్తంలో బర్త్‌డే అయినా, వెడ్డింగ్ అయినా, ప్రి వెడ్డింగ్ అయినా మన దగ్గరే చేయించుకుంటారన్నా...' అనే సంభాషణలతో టీజర్ ప్రారంభమైంది. ఫొటోగ్రాఫర్ పాత్రలో కథానాయకుడు చేసే సందడి, పెళ్లికి ముందు జరిగే ఫొటో షూట్ తంతులో అతను పడే అగచాట్లు, ఆయా పాత్రల్లో కనిపించే అమాయకత్వంతో టీజర్ సరదా సరదాగా సాగుతుంది. విజయ్ దేవరకొండ ఎక్స్‌లో ఈ టీజర్‌ని పంచుకుంటూ "ప్రపంచానికి తెలియడంకంటే ముందే తిరువీర్ గురించి నాకు తెలుసు. తను కలల ప్రపంచంలో జీవించడాన్ని చూసి నేనెంతో సంతోషిస్తుంటా. 'ది గ్రేట్ ప్రి వెడ్డింగ్ షో' టీజర్ ఎంతో ఆసక్తికరంగా, చల్లటిగాలి మనసుని తాకినట్టుగా ఉంది" అంటూ కామెంట్ చేశారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, ఛాయాగ్రహణం: కె.సోమశేఖర్, కూర్పు: నరేష్ అడప.

# నా కళ్లే నన్ను నిలబెట్టాయి



తనదైన విలక్షణ విలనిజంతో 'లియో', 'లోక: చాప్టర్ 1' చిత్రాల ద్వారా ప్రేక్షకుల్ని మెప్పించారు నృత్య దర్శకుడు శాండీ మాస్టర్. ఇప్పుడాయన 'కిష్కింధపురి' సినిమాతో నటుడిగా తెలుగులోకి అడుగు పెట్టారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో శాండీ మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ "ఈ చిత్ర విషయంలో తొలుత దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌కు కృతజ్ఞతలు చెప్పాలి. ఆయన 'లియో'లో ఆ సైకో విలన్ పాత్ర ఇవ్వకపోయి ఉంటే 'కిష్కింధపురి' ప్రయాణం మొదలయ్యేది కాదు. దర్శకుడు కౌశిక్ ఈ కథను అద్భుతంగా చెప్పారు. ముఖ్యంగా నా పాత్ర గురించి చెప్పినప్పుడు చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. అందుకే సినిమా విడుదలయ్యే వరకు నా పాత్రను ఓ సర్‌ప్రైజ్‌లా దాచి ఉంచాం. అందుకే తెరపై చీరకట్టులో.. విభిన్నమైన క్యారెక్టరైజేషన్‌లో నన్ను చూడగానే ప్రేక్షకులు థ్రిల్ ఫీలయ్యారు. నా ప్రయాణం ఓ స్ట్రీట్ డ్యాన్సర్‌గా మొదలైంది. వంద..నూటయాభై రూపాయలకు గుళ్లలో, పెళ్లిళ్లలో డ్యాన్స్ వేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. చిన్నప్పుడు నా కళ్లు చూసి అందరూ 'డెత్ గోట్ ఐస్' అంటూ గేలి చేసేవాళ్లు. ఇప్పుడు ఆ కళ్ల వల్లే నేను నటుడిగా నిలబడటం ఎంతో ఆనందాన్నిస్తోంది. నిజంగా నాకు అలాంటి కళ్లు లేకపోయి ఉంటే 'లియో'లోని ఆ సైకో పాత్రకు లోకేశ్ నన్ను ఎంచుకునేవారు కాదు.

# ఆ ఇంటర్వెల్ చూసి ఆశ్చర్యపోతారు



"బ్యూటీ' సినిమా చూశాక ప్రతి అమ్మాయికి వాళ్ల తండ్రి గుర్తొచ్చి కళ్లలో నీళ్లు తిరుగుతాయి" అన్నారు నటుడు నరేశ్ వీకే. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ చిత్రాన్ని జె.ఎస్.ఎస్.వర్ధన్ తెరకెక్కించారు. మారుతి టీమ్ ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంస్థలు నిర్మించాయి. నరేశ్, వాసుకి ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "తండ్రీ-కూతుళ్ల అనుబంధాలతో అల్లుకున్న చిత్రమిది. ఇంటర్వెల్ చూసి అందరూ ఆశ్చర్యపోతారు. ఇక అక్కడి నుంచి ద్వితీయార్ధమంతా ఎలా ఉంటుందన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమాతో ఓ వాస్తవిక కథను చూపించారు. ఇందులో ఈతరం యువత తమని తాము చూసుకుంటారు. ఈ చిత్రంలో అంకిత్ అందర్నీ ఆశ్చర్యపరుస్తాడు" అన్నారు. "ఈ కథలో ఉన్న పాయింట్ ఓ తల్లిగా నాకు బాగా కనెక్ట్ అయింది. ఒక అమ్మకు.. కూతురుకు ఉండాల్సిన అవగాహన, బాధ్యత ఈ కథలో ఉన్నాయి. ఈ చిత్రానికి నరేశ్ పాత్ర మూలస్తంభం. ద్వితీయార్ధంలో తండ్రిగా ఆయన పాత్ర ఎమోషన్‌కు బాగా కనెక్ట్ అయ్యా.

# జర్నలిస్ట్ ల పక్షాన ఉంటాం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

* **జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి వినతి**

ఖమ్మం ప్రతినిది,(భారత శక్తి ) సెప్టెంబర్ 17: మా ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్ట్ ల పక్షానే ఉంటుందని, ఎవరి పైన తప్పుడు కేసులు పెట్టబోదని జర్నలిస్టులు కూడా తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు, మరో ఇద్దరు రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదు చేయబడిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పొలాబోయిన శ్రీకాంత్,కోణతాలపల్లి నాగేశ్వరరావు,పొన్నెబోయిన పానకాలరావు, కిరణ్, నరేష్, బండారు శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పాషా, జోషేప్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

నిర్మల్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు పట్టణంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులకు,సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జెడ్పి సీఈవో గోవింద్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఎంతోమంది త్యాగధనుల ఫలితమే నేటి ప్రజాపాలన దినోత్సవం

* **దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**

సంగారెడ్డి,(భారతశక్తి ప్రతినిధి)సెప్టెంబర్17: సంగారెడ్డి జిల్లాను అన్నిరంగాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిల్పడానికి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ,పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముందుగా జిల్లా ప్రజలకు మంత్రి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్రం (హైదరాబాద్ స్టేట్) విలీనమైనదని తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధానికి చేరువగా ఉన్న సంగారెడ్డి జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత గృహ విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పి పరితోష్ పంకజ్ ,టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి డిఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య ,వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భైంసా పట్టణం లో విశ్వ ఖర్మ చేతి వృత్తుల ఆధ్వర్యంలో విశ్వ ఖర్మ జయంతి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17(భారత శక్తి ): విశ్వ ఖర్మ చేతి వృత్తుల ఆధ్వర్యంలో విశ్వ ఖర్మ జయంతి. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. చేతి వృత్తులు అంతరించి పోతున్న సందర్బంలో కేంద్ర ప్రభుత్వం విశ్వ ఖర్మ పథకం పేరిట చేతి వృత్తులను ఆదుకుంటున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వ ఖర్మలను గుర్తించి అన్ని సంక్షేమ పతకాల్లో అర్హులుగా చేసి, చేతి వృత్తులకు పెన్షన్, సంఘ భవనాలు ఆధునిక పనిముట్లు అందించి ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు విశ్వ ఖర్మ సంఘం నాయకులు రామోజీవార్. గంగప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల త్యాగాలతోనే తెలంగాణ విలీనం

* **చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు**
* **పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం**
* **తెలంగాసాయుధపోరాట వార్షికోత్సవ సభలో బాగం**
* **ఖమ్మంలో కదం తొక్కిన సి.పి.ఐ శ్రేణులు**






ఖమ్మం ప్రతినిది,(భారత శక్తి ) సెప్టెంబర్ 17: కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇది మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముస్లిం అయినప్పటికీ ఆయన కింద ఉన్న జమిందార్లు, జాగిరుదారుల, పటేల్లు, పట్వారీలు 95 శాతం హిందువులేనని ఆయన తెలిపారు. వీరి చేతుల్లోనే ఎక్కువ భూమి ఉండేదని, గ్రామీణ ప్రాంతాలలో వీరి అరచాకాలు ఎక్కువగా ఉండి ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేదికాదన్నారు. దీనికి తోడు భాషాపరమైన ఇబ్బంది కూడా ఒక కారణమైందని హేమంతరావు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నారని ఆ సమయంలో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ సి.పి.ఐ ఎ.ఐ.టి.యు.సి పక్షాన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మోహినుద్దీన్లు సాయుధపోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. సామాన్యులు సాయుధలై పోరాడారని కర్ర, వడిసెల, గొడ్డలి ఆయుధాలుగా చేబూని ప్రజలు పోరాడారాని ఆ పోరాట ఫలితంగా నైజాం గద్దెదిగక తప్పదన్నారు. అప్పటి కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా చాటుమాటు వ్యవహారాలతో మిర్ ఉస్మాన్ అలీ ఖాన్తో రహస్య ఒప్పంద కుదుర్చుకుందన్నారు. తెలంగాణ కమ్యూనిస్టులపరం అవుతుందని దేశంలో పలు చోట్ల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావించి యూనియన్ సైన్యాలను తెలంగాణకు పంపించారని హేమంతరావు ఆరోపించారు. యూనియన్ సైన్యాలు ప్రవేశించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని, కమ్యూనిస్టు యోధులను యూనియన్ సైన్యాలు హతమార్చాయని హేమంతరావు తెలిపారు. నిజాం రాజును రాజ్ ప్రముఖ్ గా గుర్తించి రాజభరణం ఇచ్చిన పటేల్ పరమ కిరాతకుడు ఖాసీం రజ్విన్ సైతం సురక్షితంగా బయటకు పంపించిన ఘటనలను మరిచి చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే తెలంగాణ దేశం మధ్యలో మరో కాశ్మీర్లో రగులుతుండేదన్నారు. సాయుధ పోరాటం ద్వారా లబ్ది పొందేందుకు ఒకరు విమోచన అంటే మరొకరు సమైఖ్యతా దినోత్సవమని, మరొకరు ప్రజా పాలన దినోత్సవమని చరిత్రను వక్రీకరించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎవరు ఏమి చెప్పినా కమ్యూనిస్టుల త్యాగం, పోరాటం లేకుడండా విలీనం జరగలేదన్నారు. మతోన్మాద శక్తులు తమకు సంబంధం లేని తెలంగాణ పోరాటంలో పోరాట చరిత్ర కోసం ప్రాకులాడటం సరైందికాదన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఒకపక్క వ్యవసాయ రంగ సంక్షోభం వట్టిపోయిన ఉద్యోగ, ఉపాధి కల్పనా రంగాలు పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మతోన్మాధం తదితర అంశాలపై బహుముఖ పోరాటాలు నిర్వహించడమే అమరులకు సరైన నివాళి అన్నారు. సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బి.జి. క్లెమెంట్, మహ్మద్ సలాం. అజ్మీర రామ్మూర్తి తదితరులు. పాల్గొన్నారు.

**రెడ్ షర్ట్ వలంటీర్ల కవాత్ - భారీ ప్రదర్శన**

సాయుధ పోరాటవారోత్సవాల ముగింపును పురస్కరించుకొని ఖమ్మంలో సి.పి.ఐ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది మంది జనసేవాదల్ కార్యకర్తలు కవాత్ నిర్వహించారు. ఎర్రజెండా చేబూని నినాదాలు చేస్తూ సాగిన ఈ కవాత్ నగర ప్రజలను ఆకర్షించింది. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంబేర్కర్ సెంటర్ మీదుగా జెడ్పీ మీటింగ్ హాల్ వరకు సాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సి.పి.ఐ కవాతో వైరారోడ్ అరుణావర్ణమైందని

## విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకతకు ప్రతీక



సంగారెడ్డి, సెప్టెంబర్ 17 (భారత శక్తి ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గారి యజ్ఞ మహోత్సవం (జయంతి ) వేడుకలను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి యజ్ఞ మహోత్సవం లో పాల్గొన్నారు.ఈ సందర్భముగా మంత్రి మాట్లాడతూ విశ్వకర్మ భగవాన్ మనకు సృజనాత్మకత, శిల్పకళ, కర్మనిష్ఠకు ప్రతీక. ఇంజనీర్లు, కళాకారులకు ఈ రోజు ప్రత్యేక మైన రోజు . భగవాన్ విశ్వకర్మను సృష్టికి మొదటి శిల్పి ,వాస్తుశిల్పిగా భావిస్తారు. నిర్మాణం, వాస్తుశిల్పం, శిల్పకళ, సాంకేతిక నైపుణ్యాల దేవుడిగా పరిగణిస్తారని తెలిపారు .విశ్వకర్మ పూజ రోజును శిల్పులు, ఇంజనీర్లు, కళాకారులు సాంకేతిక రంగంలో పనిచేసే వ్యక్తులకు ప్రత్యేకంగా భావిస్తారు. విశ్వకర్మ జయంతి రోజున ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు , పరిశ్రమల్లో వడ్రంగి నుంచి స్వర్ణకారుడు, కమ్మరి, మేస్త్రి, శిల్పి, పూజలు చేస్తారు. ఆయన సృష్టించిన దివ్య నిర్మాణాలు, శిల్పాలు మనకు మార్గదర్శకాలు. కార్మికులు, శిల్పులు, వృత్తిదారులు విశ్వకర్మ సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి వృత్తిదారునికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడానికి కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాల ద్వారా విశ్వకర్మ వర్గాల అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తుంది మంత్రి పేర్కొన్నారు .జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది వృత్తిదారుల, శిల్పకారుల పండుగ. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత విలువైనది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నామన్నారు. ప్రతి ఇంటి, ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంటుంది. అలాంటి వృత్తిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి నిపెంపొందించుకోవాలని , వృత్తులను గౌరవించుకోవాలి. విశ్వకర్మ ఆత్మవిశ్వాసం, అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం శిల్పులు, కార్మికులు, కూలీలు, సాంకేతిక రంగంలో పని చేసే వారు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పులు, కళాకారులు సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు. వారికి అవసరమైన సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. విశ్వకర్మ జయంతి స్ఫూర్తి తో అందరూ కృషి, నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ,మాధురి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగదీష్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య , ప్రజా ప్రతినిధులు, అధికారులు ,విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

# చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా: సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

**మహిళల ఆరోగ్యానికే పెద్దపీట**

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. “మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి” అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ‘స్వస్త్ నారీసశక్త్ పరివార్’ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. “ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు” అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**ప్రజారోగ్యానికి భరోసా**

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. “ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం” అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ‘ప్రాజెక్ట్ సంజీవని’ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**మహిళాభ్యున్నతే లక్ష్యం**

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. “తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం” అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

**ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు**

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. “పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

**విశాఖపై వరాల జల్లు**

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. “హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం” అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటుందని బోర్డు తెలిపింది. స్కిల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు పేర్కొంది. పూర్తి వివరాల కోసం www.tgprb.inలో చూడాలని పోలీసు నియామక మండలి తెలిపింది.

## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

మధ్యప్రదేశ్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. “ఈ రోజు, సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది” అని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. “భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు” అని మోదీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, “దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును ‘హైదరాబాద్ విమోచన దినం’గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు” అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

## ట్రంప్ కు మరో షాక్.. భారత్‌కు రానున్న యూకే ప్రధాని

ఢిల్లీ, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. ఇదే సమయంలో భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పలు విధాల యత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు షాక్ తగలబోతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ నెలలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా ముంబైలో జరిగే ప్రతిష్ఠాత్మక ఫిన్‌టెక్ సదస్సులో ఆయన పాల్గొంటారని తెలుస్తోంది. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ లండన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటనలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA), ఫిన్‌టెక్ రంగంలో సహకారంపై కీలక చర్చలు జరిగాయి. ఆ చర్చలకు కొనసాగింపుగా, ఒప్పందాలను మరింత పటిష్ఠం చేసేందుకే స్టార్మర్ భారత్‌కు రానున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ పర్యటన వేసవిలోనే జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. దీంతో అక్టోబర్ చివరి నాటికి పర్యటన ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా ప్రధాని మోదీ, స్టార్మర్ పలుమార్లు సమావేశమయ్యారు. గత జూలైలో మోదీ లండన్ పర్యటన సందర్భంగా బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్3తో కూడా భేటీ అయ్యారు. ఆ సమయంలో మోదీ గౌరవార్థం కింగ్ చార్లెస్ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాధినేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్మర్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

## ప్రధాని మోదీ బర్త్‌డే స్పెషల్.. ప్రపంచ రికార్డు దిశగా భారీ రక్తదాన శిబిరం

గుజరాత్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ (ఏబీటీవైపీ) తమ 61వ వ్యవస్థాపక దినోత్సవం కూడా ఇదే రోజు కావడంతో ‘రక్తదాన అమృత్ మహోత్సవ్ 2.0’ పేరుతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. ‘సేవే పరమావధి’ అనే ప్రధాని మోదీ ఆశయం స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం కేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంపొందించి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. సాధారణంగా నాయకుల పుట్టినరోజులను వేడుకలతో జరుపుకుంటారని, కానీ మోదీ పాలనలో ఆ రోజును లక్షలాది మంది ముఖాల్లో చిరునవ్వులు పూయించే సేవా దినంగా మార్చారని సంఘ్వీ ప్రశంసించారు. ఇంత భారీ స్థాయిలో శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను, రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వేలాది మంది దాతలను ఆయన అభినందించారు. ఈ రక్తదాన కార్యక్రమం కేవలం అహ్మదాబాద్‌కే పరిమితం కాలేదని, ప్రపంచవ్యాప్తంగా 75 దేశాల్లో 7,500కు పైగా శిబిరాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రపంచ స్థాయి ఉద్యమం ద్వారా మొత్తం 3 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి హర్ష్ సంఘ్వీ స్టేడియంలోని శిబిరాన్ని సందర్శించి, రక్తదాతలతో, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీటీవైపీకి చెందిన సీనియర్ ప్రతినిధులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆచార్య ఎస్.వి.రామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి..

: **చౌదూరి నరసింహారావు**



హైదరాబాద్, సెప్టెంబర్ 17(భారత శక్తి) : సుప్రసిద్ధ సాహితీవేత్త, సాహితీ విమర్శకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు విభాగ అధ్యక్షులు, అక్షర తపస్వి, చిర యశస్వి, సు మనస్వి ఆచార్య ఎస్.వి.రామారావు ఇక లేరు. వారు ఈ ఉదయం ఏడు గంటల సమయంలో గ్లోబల్ ఆసుపత్రిలో దివంగతులయ్యారు. వారు లేని లోటు సాహిత్య రంగంలో తీర్చలేనటువంటిది. ముఖ్యంగా వారు మా తల్లి సరోజినీ దేవి కి చిన్ననాటి స్నేహితులు. మా అమ్మమ్మ ఊరు వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపురం గ్రామం. సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం. ఎస్వి రామారావు మా తండ్రి తో (కీర్తిశేషులు చౌదూరి గోపాల రావు ) కలిసి పాలమూరు జిల్లాలో జ్యోతిర్మయి వంటి సంస్థలను నెలకొల్పి అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. మా తండ్రి స్ఫూర్తితో వారి ప్రేరణతో చౌదూరి కళాపీఠము అనే సంస్థను స్థాపించి, వారి మార్గదర్శకత్వంలో లబ్ధ ప్రతిష్టులైన ఎందరో సాహితీవేత్తలను సత్కరించుకున్నాం. ఎంతోమంది సాహితీవేత్తలను ప్రోత్సహించి, వారికి వెన్నుదన్నుగా నిలిచి వారి చేత పరిశోధనలు జరిపించిన మేరునగ ధీరుడు, నిత్య సాహితీ వ్రతుడు ఆచార్య ఎస్.వి.రామారావు . వారికి చౌదూరి కళా పీఠము అశ్రునివాళులతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. వారి ఆత్మ శాంతించాలని ఆ పరమాత్ముని ప్రార్థిస్తూ.. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి ని తెలియజేస్తున్నది.

## తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది
## ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, మహిళల పాత్ర, అభివృద్ధి లక్ష్యాలపై మాట్లాడారు.

*** మహిళల పాత్ర అపూర్వం – కోటి మందిని కోటీశ్వరులు చేస్తాం**

తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, “మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం. కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం” అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

*** విద్య, క్రీడలకు ప్రాధాన్యం – యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి నిధులపై ఫోకస్**

విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.

*** రైతులకు న్యాయం – బీసీలకు 42శాతం రిజర్వేషన్**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు. కృష్ణా, గోదావరి నదుల జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి రాజీపడేది లేదని స్పష్టం చేసిన సీఎం, “మన వాటా కోసం న్యాయపోరాటం కొనసాగుతోంది. ఇది తెలంగాణ ప్రజల హక్కు” అని అన్నారు.


*** హైదరాబాద్ అభివృద్ధిపై విశేష దృష్టి – మూసీ ప్రక్షాళనకు డిసెంబరులో శ్రీకారం**

హైదరాబాద్‌ను గేట్ ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి, పరివాహక ప్రజలకు మెరుగైన జీవితం కల్పించనున్నామని, ప్రపంచ స్థాయి నిర్మాణాలతో మూసీని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు డిసెంబర్‌లో శ్రీకారం చుడతామన్నారు. 30 వేల ఎకరాల్లో “ఫ్యూచర్ సిటీ” నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే కొందరు దీనికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని రేవంత్ కోరారు.

## వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

: **ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17 (భారత శక్తి): ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్



మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తూనికలు, కొలతలు శాఖలో పెరిగిన అవినీతి బరువు..

**ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, యావత్ భారతదేశమంతటా తూనికలు, కొలతల శాఖలో అవినీతి విస్తృతంగా పేరుకునిపోయింది.. తూనికలు, కొలతల శాఖలో అవినీతి సమస్య వినియోగదారులైన సామాన్య ప్రజలకు ఎన్నెన్నో ఇబ్బందులు, నష్టాలు కలుగజేస్తూవుంది.. ముఖ్యంగా ఆ శాఖలోని కొందరు అవినీతి అధికారులు ప్రైవేటు సిబ్బందిని నియమించుకుని అక్రమాలకు తెరలేపుతున్నారు.. అంతులేని వసూళ్లకు పాల్పడుతున్నారు.. కరెన్సీ లావాదేవీల్లో మోసాలు చేస్తున్నారు.. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా తూకాల్లో ఎక్కువగానే, తక్కువగానీ ఉండేలా అదనపు చర్యలు తీసుకుంటూ ఇబ్బడి ముబ్బడిగా మోసపూరిత చర్యలు చేస్తున్నారని నిర్దిష్టమైన సమాచారం ఉంది. ఇలాంటి కేటుగాళ్లు చిరు వ్యాపారుల నుంచి, వినియోగదారుల నుంచి అనధికారిక వసూలు చేస్తూ, రశీదులు ఇవ్వకుండా డబ్బు తీసుకుంటున్నారు. ఈ విధంగా మోసాలు జరుగుతూ ఉంటే విశిష్టమైన అధికారాలు కలిగిన ముఖ్యమైన అధికారుల పనితీరు, లీగల్ మెట్రాలజీ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమార్జనకు వెనుకేసుకుంటున్నారన్నది స్పష్టంగా అర్థం అవుతోంది.. కాగా కొన్ని నియంత్రణల లోపాలు, సిబ్బంది కొరత కారణంగా ఈ అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు.. ఈ సమస్యలు ప్రజలను, చిరు వ్యాపారులను వంచనకు గురి చేస్తున్నాయి.. ప్రభుత్వం పట్టించుకోకపోతే న్యాయపోరాటం చేయడానికి వెనుకంజ వేయమని హెచ్చరిస్తోంది " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..**



(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) :** అవినీతి బరువు రోజు రోజుకూ పెరిగిపోతున్న తూనికలు, కొలతల విభాగంలో అవినీతిని నిర్మూలించే అంశాలు చాలానే ఉన్నాయి.. వీడితే ఎన్నెన్నో మార్గాలు కూడా కనిపిస్తాయి.. కానీ చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వాలు, అధికారుల చొరవ అవసరం అన్నది నిర్వివాదాంశం.. ముఖ్యంగా అవినీతి నిరోధన కోసం కఠినమైన విచారణలు, పెద్ద ఎత్తున ఆయా అధికారుల మీద చర్యలు తీసుకోవడం చేయాలి.. అధికారుల, సిబ్బంది ప్రమాణాలను పెంపొందించడం, ప్రభుత్వం ఈ వ్యవస్థను బలోపేతం చేయడం జరగాలి.. ప్రైవేటు సిబ్బందితో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండా పనిచేయకుండా నియంత్రించటం చేయాలి.. ప్రమాదకరమైన, అక్రమ చర్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి సమర్థవంతంగా ఆ ఫిర్యాదులపై స్పందించాలి..

అన్ని దుకాణాల్లో, వ్యాపారాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారుల పర్యవేక్షణ వీలైనంతగా పెంచాలి.. సాంకేతిక పరిజ్ఞానం అంటే సీసీటీవీ, కంప్యూటరీకరణ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలి.. ప్రభుత్వ నియమాలు, ప్రమాణాలు, నిబంధనలపై ప్రజలకు అవగాహన కలిగించాలి.. ఈ విధంగా అవినీతి తగ్గించి, తూనికలు, కొలతల శాఖలో న్యాయం, ప్రామాణికతను పెంపొందించవచ్చు.

తెలంగాణ రాష్ట్ర తూనికలు, కొలతల విభాగంలో అవినీతికి కారణమైన ముఖ్యమైన విధానపరమైన లోపాలు ఉన్నాయి.. వాటిని పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు.. నిర్దిష్ట అవినీతి కార్యకలాపాలను గుర్తించడం, నిరూపించడం కష్టం అవడం వల్ల అవినీతి నిరోధక చర్యలు సమర్థవంతంగా ఆచరణలోకి రాకపోవడం జరుగుతోంది.. ఈ విభాగంలో ఉన్న నియంత్రణ వ్యవస్థలు, పర్యవేక్షణ వ్యవస్థల లోపాలు, సరైన ప్రమాణాల నిర్ధారణ లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.. అధికారుల మధ్య రహస్య ఒప్పందాలు.. కమీషన్లు తీసుకోవడం.. అక్రమ వసూళ్ల వంటి చర్యల వలన కొంతమంది తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు..



ఇక సాంకేతిక పద్ధతుల లోపం అంటే మానవ ఆధారిత రికార్డింగ్స్, లక్షణాల మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.. దీని వల్ల మోసపూరిత చర్యలు సహజంగానే జరుగుతూ వున్నాయి.. అలాగే ప్రజల నుంచి, చిరు వ్యాపారుల నుంచి ఫిర్యాదులు సమర్థవంతంగా స్వీకరించి, విచారణ చర్యలు త్వరితగతిన చేపట్టకుండా ఉండటం ఒక బలమైన కారణంగా చెప్పుకోవచ్చు.. ఇక అధికారుల కంటే అధికంగా ప్రైవేటు సిబ్బంది లేదా మూడవ వర్గాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడి దుర్వినియోగానికి దారి తీస్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. అవినీతి నిరోధక చట్టాలు, విధానాలు ఉన్నా అవి అమలులో వైఫల్యం చెందుతున్నాయి..

ఇక స్థిరమైన, సక్రమమైన ఆడిట్, మానిటరింగ్, ప్రతివేదికల నిర్వహణలో లోపాలు చోటు చేసుకుంటున్నాయి.. నియమాలు, విధానాలు సరిఅయిన పద్ధతిలో అమలు అవడం లేదు.. దీంతో అవినీతికి మార్గం సుగమం అవుతోంది.. ఈ లోపాల వల్ల తూనికలు, కొలతల శాఖలో అవినీతి చర్యలు హేతుబద్ధంగా జరగిపోతున్నాయి. ఇవి ప్రభుత్వం దృష్ట్యా, నియంత్రణ పద్ధతుల పరిమితి, జవాబుదారీతనం లేకపోవడంతో మరింత ప్రమాదకరంగా పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి..

తూనికలు, కొలతల విభాగంలో అవినీతి విధానపరమైన లోపాలను గుర్తించడానికి ఉపయోగించే ముఖ్య ఆడిటింగ్ మెట్రిక్స్ లో కూడా అనుమానాస్పద పర్యవేక్షణ కనిపిస్తోంది.. విధానాలు, నియమాలు సక్రమంగా పాటింపబడుతున్నాయా లేదా అనే





అంశాన్ని అంచనా వేయటం తప్పనిసరి.. ఇక జరుగుతున్న మోసాలు, తప్పుల్ని గుర్తించడానికి ఉన్న అకౌంటింగ్ లేదా ఇతర ఫైలింగ్ లోపాలను నిశితంగా పరిశీలించడం చేయాలి.. ఇక ఈ శాఖలో అమలవుతున్న తనిఖీ, పర్యవేక్షణ వ్యవస్థలు పనిచేస్తున్నాయా? అవినీతి అడ్డుకునే విధంగా ఉన్నాయా అనేది అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది..

కొలతలు, మోతాదులు సరిగా నమోదు అవుతున్నాయా, డేటా సమయానికి అప్డేట్ అవుతుందా అనే విషయం కూడా ఎంతో ముఖ్యమైన విషయం.. సంబంధిత దస్త్రాలు, రసీదులు, లావాదేవీల సరిచూడటం, ఏవిడ్ మోసపూరిత చర్యలు ఉన్నాయా అనేది పరిశీలించడం జరగాలి.. అందిన ఫిర్యాదులను ఖచ్చితంగా పరిశీలించి, వాస్తవ సమస్యలకు స్పందించి శీఘ్ర పరిష్కారాలు చేస్తున్నారా అనేది కూడా ముఖ్యమైన అంశంగా ప్రభుత్వం భావించాలి..

ఇక సీసీటీవీలు, ఆటోమేటెడ్ సిస్టమ్స్ ద్వారా పరిశీలనలు జరుగుతున్నాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది.. సిబ్బందికి సరైన శిక్షణ, సిబ్బంది నైపుణ్యాలు, నియమావళి పాటింపులో మేధావుల సూచనలు తీసుకుని వాటిని అమలు చేస్తూ ప్రమాదాలను తగ్గించవచ్చు..

ముఖ్యంగా ఆడిట్ నివేదికలు పూర్తి రూపంలో ఉన్నాయా లేదా..? సంబంధిత నిబంధనలు పాటిస్తున్నారా లేదా..? అన్నది మానిటరింగ్ చేయాలి..

ఈ ఆడిటింగ్ మెట్రిక్స్ ద్వారా అవినీతి పరిస్థితుల గుర్తింపు, నివారణకు ప్రాముఖ్యతనిచ్చే చర్యలను సులభంగా అమలు చేయవచ్చు అన్నది విశ్లేషకుల సూచన.. తెలంగాణ తూనికలు, కొలతల విభాగానికి ప్రత్యేకంగా 68 ప్రాథమిక ఆడిటింగ్ మెట్రిక్స్ సూచనలు ఇలా ఉన్నాయి..

కొలతలు, తూనికలు సరైన ప్రమాణాల ప్రకారం జరుగుతున్నాయా అన్నది తనిఖీ చేయాలి.. అనధికారిక లేదా తప్పుడు లావాదేవీలు జరుగకుండా చూడటం.. ఎలాంటి అనుమతి లేకుండా వసూలు చేసిన కేసుల సంఖ్యను గుర్తించాలి.. ప్రజలనుంచి, వ్యాపారులనుంచి వచ్చే ఫిర్యాదులకు వేగంగా స్పందించడం, పరిష్కారం చూపడం జరగాలి.. ఇక మరీ ముఖ్యంగా ఆడిట్ లో ఎన్ని విధానపరమైన లోపాలు, అప్రామాణికతలు చోటుచేసుకుంటున్నాయి గుర్తించగలగాలి.. ఈ శాఖలో పనిచేసే సిబ్బందికి సరైన అవగాహన, శిక్షణ ఇవ్వాలి.. ఇక సీసీటీవీలు, డిజిటల్ పరికరాలు వాడకం పెంచాలి.. ఇలాంటి అతి ముఖ్యమైన మార్గదర్శకాలు, పాటించడం మూలాన అవినీతి గుర్తింపు, నివారణకు వీలు కల్పిస్తాయని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " సూచిస్తోంది..

## మేయర్ కృషితో బస్తీకి రానున్న బడి

**– నెరవేరనున్న దశాబ్దాల బస్తీ ప్రజల కల**

**– ప్రజల హర్షా తిరేకాలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : బంజారాహిల్స్ డివిజన్ లోని శ్రీ రామ్ నగర్ కాలనీ బస్తీలో 7 వేలకు పైగా ప్రజలు నివసిస్తుంటారు. ఇప్పటివరకూ ఇక్కడ స్కూలు లేదు. బస్తీ ప్రజలు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి గతంలో తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యా శాఖ అధికారుల దృష్టికి మేయర్ తీసుకెళ్లగా స్థలం లేకపోవడంతో పాఠశాల ను ఏర్పాటు చేయలేకపోతున్నామని అధికారులు తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తుచేసుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాఠశాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించేందుకు అధికారులతో పలు దఫాలుగా చర్చించారు. ఈ క్రమంలోనే 4 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం 240 గజాలను కాలనీలో బడి భవన నిర్మాణానికి వీలుగా ఈ మధ్యనే గుర్తించారు. బడి భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వీలుగా శ్రీరాం నగర్ కాలనీ వాసుల సమక్షంలో షేక్ పేట రెవెన్యూ అధికారులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యాశాఖకు భూమి అప్పగిస్తూ సంబంధిత పత్రాలను బుధవారం అందజేశారు. మరోవైపు ప్రాథమిక పాఠశాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా సమర్పించారు. త్వరలోనే కలెక్టర్ నిధులతో విద్యాశాఖకు అప్పగించిన స్థలంలో బడి భవనం నిర్మించనున్నారు.

**బస్తీ ప్రజల హర్షం**

శ్రీరామ్ నగర్ కాలనీ లో బడి కోసం దశాబ్దాలుగా అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిశాం. బడి ఏర్పాటు కాలేదు. ఫలితంగా మా పిల్లలు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేది. ప్రైవేట్ చదువులు భారం అయ్యాయి. కొందరూ చదువుకు దూరమయ్యారు. మేయర్ దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించారు. బడి నిర్మాణానికి స్థల గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. త్వరలోనే మా కల సాకారం కానుంది. స్పందించిన మేయర్ కు మాకు కాలనీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటాం.



## మాట నిలబెట్టుకోని ప్రభుత్వం

- **దరికి చేరని ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉద్యోగుల వ్యథలు..**
- **ఆరోగ్య మిత్రల క్యాటగిరీ మార్పుకోసం విజ్ఞప్తులు చేసినా ఫలితం శూన్యం..**
- **మంత్రి హామీ ఇచ్చి సంవత్సరకాలం గడచినా అతీ గతీ లేదు..**
- **2007 నుంచి విధులు నిర్వహిస్తున్నా ప్రభుత్వానికి కనికరం కలగడం లేదు..**
- **మరోమారు సెక్రెటరియేట్ లో ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి విన్నవించిన ఉద్యోగ సంఘ నాయకులు..**
- **సీఎంని సంప్రదించి రెండు వారాల్లో సమస్య పరిష్కరిస్తామని మంత్రి హామీ..**
- **ఈ సారైనా మంత్రి హామీ నిలబెట్టుకుని.. తమ సమస్యలు తీరుస్తారని ఆశాభావం వ్యక్తం..**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (భారత శక్తి) : ఆరోగ్య మిత్రల విషయంలో ప్రభుత్వం అంగీకరించిన క్యాడర్ మార్పు రెమ్యూనరేషన్ పెంపుదల అమలు ఎప్పుడు జరుగుతుంది అని వారు ప్రశ్నిస్తున్నారు.. ప్రభుత్వం స్పందించక పోవడంతో వారు 6 ఆగష్టు 2024 నాడు ఒక సమ్మె నోటీసు ఇచ్చారు.. ఈ క్రమంలో సెప్టెంబర్ 20 2024 నాడు హెల్త్ మినిస్టర్ సమీక్షించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమణ చేస్తున్నామంటూ హామీ పత్రం కూడా ఇవ్వడం జరిగింది..

ముఖ్యంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నందు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆరోగ్య మిత్రల యొక్క క్యాటగిరీ మార్పు చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.. డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాటగిరీలోకి మార్చాలని, వేతనం రూ.22,750/లు పెంచాలని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలో ఆలస్యమైన నేపథ్యంలో యూనియన్ తేది: 06,08, 2024న సిఇఓ గార్కి సమ్మె నోటీసు ఇచ్చారు.. తేది: 17.09.2024 వరకు వేచి చూశారు.. ప్రభుత్వం స్పందించని పక్షంలో 18.9, 2024 నుండి సమ్మెలోకి వెళ్ళాము. ఈ పరిస్థితిలో ఆరోగ్య శాఖా మంత్రివర్యులు, ఆనాటి సిఇఓ తేది: 18.09.2024, 20.09.2024 చర్చలు జరిపారు.

కాగా 20.9.2024 నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో యూనియన్ ప్రతినిధులతో మంత్రి, సిఇఓ కొన్ని విషయాలను అంగీకరించి 2024 ఏప్రిల్ నుండి అమలు చేస్తామని హామీ యిచ్చారు. యూనియన్ నుంచి సమ్మె విరమిస్తున్నట్లు వ్రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వడం జరిగింది. మంత్రి కార్యాలయం ఈ విషయాలు అంగీకరించి అమలు చేస్తామని ప్రకటించింది.

ఆరోగ్య మిత్రలకు డేటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్లోకి మార్చుటకు అంగీకరించారు. వేతనం రూ. 15,600/లు నుండి రూ.19,500/లు పెంచుతాం. 2024 ఏప్రిల్ నుండి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.. సమ్మె చేసిన 3 రోజుల వేతనం చెల్లించుటకు కూడా హామీ ఇచ్చారు.. సమ్మె నోటీసు లోని మిగిలిన డిమాండ్లు పరిశీలించి అమలు చేస్తామని సానుకూలంగా స్పందించారు. ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించుట..8 గంటలు పనిదినాలు అమలు చేయుట. ఎస్ఆర్ఎస్ సమస్య, హెల్త్ కార్డుల సమస్య. అలాగే చనిపోయిన కుంటుంబాలకు ఎక్స్ గ్రేషియా తదితరాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు..

కావున సమ్మె విరమణ సందర్భంగా మంత్రి, సిఇఓ లు అంగీకరించిన అంశాలను అమలు చేయాలని మంత్రికి విగణపతి చేశారు.. ఈ విషయమై మంత్రి దామోదర రాజనరసింహ సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి రెండు వారాలలో సమస్యను పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని చెప్పడం జరిగింది.

కాగా సంవత్సరమైనా మంత్రి హామీ అమలు కాలేదు.. మూడుసార్లు వీరి క్యాడర్ ఫైల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ తిప్పి పంపడం జరిగింది. ఈ సమస్యపై తక్షణమే ముఖ్యమంత్రి కానీ, ఆర్థిక శాఖ మంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి కలసి తక్షణమే గత సంవత్సరం ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య మిత్ర లు మరోసారి నిరవధిక సమ్మెకు వెళ్లడానికి అయినా వెనకడుగు వెయ్యరని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి, యాదయ్య, ఉపాధ్యక్షులు సుమన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం, హైదరాబాద్ జిల్లా నుండి వజ్రా, వరలక్ష్మి పాల్గొనడం జరిగింది..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.